# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 268 | హైదరాబాద్ | సోమవారం 20-04-2026 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

ఒప్పందానికి ఒప్పుకోకపోతే విధ్వంసమే.. ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక!



11లో

## హైదరాబాదులో ఈదురుగాలులు
## వడగళ్ల వాన బీభత్సం

- గాలివాన ధాటికి నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- హైదరాబాద్ నగరానికి రాత్రి 7 గంటల వరకు వర్ష సూచన
- మేడ్చల్, రంగారెడ్డి సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

## హైదరాబాద్ పోలీసుల 'ఆపరేషన్ ఆక్టోపస్ 2.0'...



11లో

- దేశవ్యాప్తంగా 52 మంది అరెస్ట్ అరెస్టయిన వారిలో 32 మంది బ్యాంకు అధికారులు
- 9 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించిన 16 ప్రత్యేక బృందాలు
- మ్యూల్ ఖాతాలు తెరవడంలో అధికారుల పాత్ర ఉన్నట్లు నిర్ధారణ
- ఫిబ్రవరిలో జరిగిన ఆపరేషన్ ఆక్టోపస్-1కు ఇది కొనసాగింపు



## తమిళనాడు బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు
## 18 మంది మృతి

- తమిళనాడు విరుధునగర్‌లో భారీ పేలుడు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన
- దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం స్టాలిన్
- సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశం

11లో

మహిళా బిల్లుపై కేంద్రం
## తదుపరి అడుగులు ఇవే!

- అన్ని పార్టీలతో మరోసారి చర్చలు జరిపి ఏకాభిప్రాయం సాధించాలని యోచన
- జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే రిజర్వేషన్ల అమలు
- బిల్లును మళ్లీ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్న ప్రభుత్వం

11లో





చెన్నై సూపర్ 6
## స్టాలిన్ హామీల జల్లు

- చెన్నై జిల్లాకు 'సూపర్ 6' పేరుతో ప్రత్యేక మేనిఫెస్టో
- ఆరు కీలక రంగాల్లో 20 ప్రధాన ప్రకటనలు
- 1000 కొత్త మినీ బస్సులు, ఏఐ ఆధారిత ట్రాఫిక్ వ్యవస్థ
- మౌలిక వసతుల ప్రాజెక్టులకు కచ్చితమైన గడువులు
- రూ.10,000 కోట్లతో గ్లోబల్ సెంటర్, 20,000 ఉద్యోగాల కల్పన

11లో



విద్యాసంస్థల్లో డ్రగ్స్ నియంత్రణ..
## గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రధాన చర్చ
- డ్రగ్స్ కట్టడికి పలు సూచనలు చేసిన గవర్నర్
- గవర్నర్ సూచనలను పరిగణనలోకి తీసుకుంటామన్న సీఎం
- సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి

11లో

చంద్రబాబు బర్త్ డే..
## సీడీపీ విడుదల చేసిన నారా లోకేష్

- చంద్రబాబు 76వ పుట్టినరోజు సందర్భంగా సీడీపీ విడుదల
- సోషల్ మీడియా ద్వారా ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్
- టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో లోకేష్ తొలి సందడి
- పార్టీలో రెండో స్థానానికి లోకేష్ ప్రమోషన్ పై విశ్లేషకుల ఆసక్తి
- పాలనపై చంద్రబాబు దృష్టి పెట్టేందుకే పార్టీలో ఈ మార్పులని అంచనా

11లో






## పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి: కేటీఆర్

11లో

సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని కేటీఆర్ ట్వీట్

భారత శక్తి®

# అదను చూసి దెబ్బకొట్టిన విపక్షాలు

నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రతిపాదించిన 50 శాతం సీట్ల పెంపు బిల్లు వీగిపోయింది. అయితే ఈ సూత్రం ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ మేధోమథనానికి దారితీసింది. బిల్లు చారిత్రాత్మకం.. దేశంలో ఉన్న మహిళలకు లభిస్తున్న గౌరవం.. ఇకపై వారు మరింత సాధికారత సాధించవచ్చు. చట్టసభల్లో మరింత సమున్నతంగా కొనసాగవచ్చు.. భారత మహిళలు మరింత అభివృద్ధి చెందుతారని ఆశిస్తున్నాం.. ఇదీ మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టసభల్లోకి వచ్చే ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ మహిళలను ఉద్దేశించి రాసిన లేఖ. ఈ బిల్లు చర్చకు వచ్చే ముందు పార్లమెంట్లో విస్తృత సమావేశం జరిగింది. అధికార పక్షం నుంచి మొదలు పెడితే ప్రతిపక్షం వరకు నాయకులు తమ తమ వాణి వినిపించారు.. దీంతో చట్టసభల్లో మహిళ బిల్లు నెగ్గుతుందని.. మహిళలకు రిజర్వేషన్ వర్తిస్తుందని అందరూ అనుకున్నారు. కానీ చారిత్రాత్మకమైన బిల్లు వీగిపోయింది. విపక్షాల ఐక్యత ముందు నరేంద్ర మోడీ ప్రభుత్వం తలవంచింది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. విపక్షాల ఐక్యత ముందు తలవంచక తప్పలేదుఈ బిల్లు ఆమోదానికి మూడింట రెండు వంతుల మెజారిటీ కావాలి. ఆ మెజారిటీని కూడగట్టడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైంది. దశాబ్దాలపాటు నెరవేరని కలగా ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు సహకారం కాలేదు.. శుక్రవారం పార్లమెంట్లో ఉత్కంఠ భరితమైన వాతావరణం మధ్య.. ఈ బిల్లుపై ఓటింగ్ నిర్వహించారు. సభకు మొత్తం 528 మంది హాజరయ్యారు. అనుకూలంగా 298 మంది మాత్రమే ఓటు వేశారు. మిగతా 230 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి నోచుకోవాలంటే కనీసం 352 మంది సభ్యులు ఆమోదం తెలపాలి. మ్యాజిక్ ఫిగర్ పొందడానికి 54 ఓట్లు అవసరం. అయితే వారంతా వ్యతిరేకంగా ఓటు వేయడంతో బిల్లు ఆమోదానికి నోచుకోలేదు. దీంతో బిల్లును తిరస్కరించామని స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. సభను మరుసటి రోజుకు వాయిదా వేస్తున్నట్టు వెల్లడించారు. మొదటినుంచి కూడా డీలిమిటేషన్ చేపట్టాలని నిబంధన పై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. మహిళా రిజర్వేషన్ అమలుకు ముందు దీనిని చేపట్టాలనే ప్రభుత్వ నిబంధన పై మండిపడుతున్నాయి.. "ఇప్పుడు మీరెందుకు రిజర్వేషన్ అమలు చేయడం లేదు? భవిష్యత్ కాలంలో నిర్వహించే డీలిమిటేషన్ పేరుతో కాలయాపన చేస్తున్నారు. ఇది మహిళలకు గర్వభంగాన్ని కలిగించే అంశమని" విపక్షాలు కేంద్రంపై మండిపడుతున్నాయి. అంతేకాదు కీలకమైన ఓటింగ్ సమయంలో విపక్షాలు మొత్తం ఏకతాటిపైకి వచ్చాయి. అంతేకాదు, మిత్రపక్షాలను కూడా కేంద్రం ఒప్పించలేకపోవడం నరేంద్ర మోడీ వైఫల్యానికి నిదర్శనం అని విశ్లేషకులు అంటున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయిన తర్వాత.. కేంద్రం వెంటనే అప్రమత్తమైంది. మహిళా రిజర్వేషన్లతో సంబంధం ఉన్న డీ లిమిటేషన్ బిల్లు 2026, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్టాల సవరణ బిల్లులు మొత్తం వెనక్కి తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి ప్రకటించడం విశేషం. వాస్తవానికి బిల్లులను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం ఒకరకంగా బలహీనతను నిరూపిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. విపక్షాలు ఎన్నడూ లేనంతగా ఐక్యతను ప్రదర్శిస్తున్నాయి. దీనిని పసిగట్టడంలో అధికార పక్షం విఫలమైంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లు అమలవుతాయా.. ఇంకా కొంతకాలం ఇలానే ఉంటుందా.. అనే సందిగ్ధం కొనసాగుతూనే ఉంది. కాకపోతే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు నోచుకోకపోవడంతో.. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా మహిళల ప్రభావం ఎన్నికల మీద పడుతుందని తెలుస్తోంది. అయితే మహిళా రిజర్వేషన్ బిల్లును ఇప్పటితోనే కేంద్రం నిలిపి వేస్తుందా.. ఎన్నికలకు ముందు కొత్త సొంతం ముందుకు వస్తుందా.. విపక్షాల ఒత్తిడికి తలవంచుతుందా.. డీలిమిటేషన్ నిబంధన తొలగించి.. తాజాగా కొత్త బిల్లు ప్రవేశపెడుతుందా.. ఈ ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం లభించాల్సి ఉంది. జనాభా ప్రాతిపదికన మాత్రమే పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం దారుణంగా పడిపోతుందన్న ఆందోళనలతో కేంద్రం ప్రతిపాదించిన ఈ ప్రోరాటా పద్ధతి ఏ మేరకు సమన్యాయం చేకూరుస్తుందనే దానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. అమిత్ షా ప్రతిపాదించిన ఫార్ములాలోని ప్రధానాంశం ఏమిటంటే.. ప్రతి రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలను కచ్చితంగా 50 శాతం మేర పెంచడం. దీనివల్ల రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న ప్రాతినిధ్య నిష్పత్తి ఏమాత్రం మారదు. ఉదాహరణకు, లోక్‌సభలో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 24 శాతంగా ఉంది. అన్ని రాష్ట్రాల్లోనూ సీట్లు 50 శాతం పెరిగినప్పుడు, మొత్తం సీట్ల సంఖ్య పెరిగినా దక్షిణాది రాష్ట్రాల వాటా అదే 24 శాతంగా కొనసాగుతుంది. తద్వారా జనాభా నియంత్రణ పాటించినందుకు ఏ రాష్ట్రమూ తన రాజకీయ బలాన్ని కోల్పోదని కేంద్రం భరోసా ఇస్తోంది. ఈ ప్రోరాటా పద్ధతి ఒక మధ్యేమార్గం . కేవలం 2021/2026 జనాభా లెక్కల ఆధారంగా సీట్లు కేటాయిస్తే, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరిగి, దక్షిణాది ప్రాబల్యం 18-20 శాతానికి పడిపోయే ప్రమాదం ఉంది. కానీ, ఈ 50 శాతం పెంపుదల సూత్రం వల్ల ఉత్తరప్రదేశ్ లేదా బీహార్ వంటి రాష్ట్రాలకు అదనపు ప్రయోజనం కలగదు, అలాగే కేరళ లేదా తమిళనాడు వంటి రాష్ట్రాలకు నష్టం వాటిల్లదు. అంటే, పార్లమెంటులో ఒక బిల్లును ఆమోదించుకోవడానికి అవసరమైన ఓట్ల శాతంలో దక్షిణాది రాష్ట్రాల బలం యధాతథంగా ఉంటుంది. అయితే, ఇక్కడ ఒక చిన్న మెలిక ఉందని కొందరు నిపుణులు విశ్లేషిస్తున్నారు. శాతం పరంగా వాటా మారకపోయినా, సంఖ్యాపరంగా ఉత్తరాది రాష్ట్రాల్లో పెరిగే సీట్లు ఎక్కువగా ఉంటాయి. . 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణన ఆధారంగా కొత్త నియోజకవర్గాల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం కానుంది. ముందున్న రోజుల్లో డీలిమిటేషన్ అనేది కేవలం సాంకేతిక ప్రక్రియ మాత్రమే కాకుండా, ఫెడరల్ స్ఫూర్తికి సంబంధించిన అంశంగా మారనుంది. జనాభాను నియంత్రించిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా సమాన ప్రాతినిధ్యం ఎలా కల్పిస్తారనేది ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందున్న పెద్ద సవాలు. ఈ ప్రక్రియపై రాజకీయ ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ భవిష్యత్తు మరియు రాష్ట్రాల హక్కుల మధ్య సమతుల్యతను కాపాడటమే ఈ పునర్విభజన అసలు లక్ష్యం కావాలని ప్రజలు కోరుకుంటున్నారుఅయితే, ఈ ప్రక్రియను రాజ్యాంగబద్ధంగా ఎలా అమలు చేస్తారు? ఆర్టికల్ 82ను ఎలా సవరిస్తారు? అనే సాంకేతిక అంశాలపై ప్రభుత్వం ఇచ్చే వివరణపైనే ఈ ఫార్ములా విజయం ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతానికి మాత్రం, ప్రోరాటా పద్ధతి దక్షిణాది ప్రయోజనాలకు ఒక రక్షణ కవచంగా కనిపిస్తోంది.

=====================

# నత్తనడకన దిండి- చించినాడ పనులు

రాజమండ్రి, ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

ఉభయ గోదావరి జిల్లాలను కలుపుతూ దిండి- చించినాడ గ్రామాల వద్ద వశిష్ట నదీపాయపై నిర్మించిన వంతెన మరమ్మత్తుల పేరుతో భారీవాహనాలను నిషేదించి ఇప్పటికి 8నెలలు పూర్తి కావస్తుంది.. అయినప్పటికీ మరమ్మత్తు పనులు నత్తనడకన సాగుతుండడం ప్రజలకు తీవ్ర ఆగ్రహాన్ని కలిగిస్తోంది. అటు పశ్చిమగోదావరి జిల్లా, నర్సాపురం జిల్లాలు ఇటు అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో ఉన్న విద్యాసంస్థలకు అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రతీరోజూ రాకపోకలు సాగిస్తుంటారు. ఈ వంతెన మరమ్మత్తులతో అటుగా విద్యార్థులు నడిచి వచ్చి వెళుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. ఇదే తరహాలో ఉద్యోగులు కూడా అనేక సమస్యలు లేవనెత్తుతున్నారు. ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు అయితే వర్ణణాతీతం అంటున్నారు..బస్సు ఎక్కి దిండి వద్ద దిగాల్సి వస్తుందని, మళ్లీ వంతెన పొడవునా నడిచి చించినాడ వెళ్లి అక్కడ బస్సు ఎక్కి వెళ్లాల్సి వస్తోందని, అదేవిధంగా సాయంత్రం తిరిగి ఇళ్లకు వస్తున్నప్పుడు చించినాడ వరకు బస్సులో వచ్చి అక్కడి నుంచి వంతెన పక్క నుంచి నడిచి మళ్లీ దిండి వద్ద బస్సు ఎక్కాల్సి వస్తోందని తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.. ఇదే తరహాలో కళాశాల బస్సులు వంతెనకు ఇరువైపులా ఉంచి విద్యార్థులను తరలిస్తున్నాయి. ఈమధ్యలో వంతెన పొడవునా నడుచుకుంటూ వెళ్లడం వల్ల రెండు గంటల సమయం వృథా అవుతుందంటున్నారు విద్యార్థులు.. దీని వల్ల అలసిపోవడం, కాలేజీలకు లేట్ అవ్వడం జరుగుతుందని వివరిస్తున్నారు. ఈప్రభావం చదువుపై పడుతుందంటున్నారు...దిండి - చించినాడ వద్ద 216 జాతీయ రహదారిని కలుపుతూ ఉన్న ఈ వంతెన ప్రాధాన్యత అంతా ఇంతా కాదు.. కేవలం పశ్చిమగోదావరి జిల్లాల ప్రజలే కాదు విశాఖపట్నం నుంచి వచ్చిన వారు నర్సాపురం, మచిలీపట్నం, విజయవాడ వెళ్లేవారు ఎక్కువగా ఈ రహదారి ద్వారా ప్రయాణాలు సాగిస్తుంటారు.. ట్రక్కులు, గూడ్స్ వెహికల్స్ కూడా ఈ రోడ్డు ద్వారా ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటాయి.. ఈ వంతెన మమ్మత్తులతో భారీ వాహనాలకు బ్రేక్ వేశామని చెబుతున్నా రాత్రి వేళల్లో అయితే లైట్ మోటారు వెహికల్స్‌కు కూడా అనుమతులు నిలిపివేయడం ప్రజల ఆగ్రహానికి కారణం అవుతుంది..2025 ఆగస్టు 25 నుంచి మరమ్మత్తుల నిమిత్తం ఈ వంతెనపై నిషేధం విధించారు. అప్పటి నుంచి బస్సులు, లారీలు, ఐషర్ వేన్‌లు ఇలా కొంచెం పెద్ద వాహనాలు ఏవీ రాకుండా నిషేదించారు. కార్లు, ఆటోలు, బైక్‌లకు మాత్రమే వెళ్లేందుకు అవకాశం కల్పించడగా వాటికి కూడా రాత్రివేళల్లో నిలిపివేయడంతో ఈ వంతెనపై ఏ సమయంలో ఎటువంటి ఆటంకం కలుగుతుందో తెలియని ప్రజలు ఈ మార్గంలో ప్రయాణాలు విరమించుకుంటున్నారు.. ఇప్పటివరకు వంతెన బేరింగ్ పనులు చేస్తోన్న సదరు కాంట్రాక్ట్ సంస్థ ఈ పనులను కూడా నత్తనడకన చేస్తుందని విమర్శిస్తున్నారు. మరో నెల రోజులు పైబడి వంతెన మరమ్మత్తులు జరుగుతాయని అధికారులు చెబుతున్నప్పటికీ మరో మూడు నెలల వరకు ఇదే పరిస్థితి కొనసాగేలా ఉందని ప్రజలు పెదవి విరుస్తున్నారువంతెన బేరింగ్ మరమ్మత్తు పనులు నిర్వహించే



క్రమంలో వంతెన పిల్లర్ల వద్ద ఉన్న జాయింట్‌పై ఒత్తిడి పడకుండా పైన ఒక తాత్కాలిక ఇనుప వంతెన అమర్చుతున్నారు. ఇది ర్యాంప్ లు కలిగి ఎత్తుగా ఉండడంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయంటున్నారు. తాత్కాలిక వంతెన ర్యాంపు ఎక్కించే క్రమంలో కార్లు వేగాన్ని పెంచి వెళ్లడం వల్ల పలు ప్రమాదాలు జరిగాయని చెబుతున్నారు. 2025 ఆగస్టు 25 నుంచి ప్రారంభమైన ఈ మరమ్మత్తు పనులు పొడిగిస్తూ వస్తున్నారు.. ఇప్పటికే మూడు సార్ల వంతెనపై నిషేదాజ్ఞలు పొడిగిస్తూ వచ్చిన సదరు కాంట్రాక్టు సంస్థకు ఇచ్చిన గడువు పూర్తి అయినా ఇప్పటికీ మరమ్మత్తులు పూర్తి చేయలేని దుస్థితి కనిపిస్తోంది. కొన్ని రోజుల్లోనే పూర్తి స్థాయిలో వంతెన మరమ్మత్తులు పూర్తిచేస్తామని చెప్పుకొస్తున్నా అక్కడ పరిస్థితులను బట్టి మరో మూడు నెలలు పాటు కాలయాపన చేసేలా ఉన్నారని ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# కిడ్నీ వ్యాధి మూలాల అన్వేషణ

శ్రీకాకుళంఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ వ్యాధి మూలాల అన్వేషణ ప్రక్రియ మొదలైంది. నిపుణుల నియామకాలు, మౌలిక సదుపాయాల కల్పన పూర్తయ్యింది. విశాఖలోని కింగ్ జార్జ్ ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలతో ప్రత్యేకంగా ల్యాబ్ ను ఏర్పాటు చేశారు. ఉద్దాన ప్రాంత వాసుల నుంచి వ్యాధుల రాకకు కారణాలపై రక్త నమూనాలను సేకరిస్తున్నారు. కిడ్నీ వ్యాధుల బారినపడే అవకాశం ఉన్న వారిని ముందుగానే గుర్తించేలా మూత్ర నమూనాల పరీక్షలో 'బయో మార్కర్స్' విధానాన్ని ఈ సారి కొత్తగా అమలు చేస్తున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ప్రశ్నావళి ద్వారా స్థానికుల నుంచి సమాధానాలు రాబడుతున్నారు. ఇప్పటివరకు ఉద్దాన ప్రాంతంలో తీసుకున్న చర్యల గురించి పరిశోధన బృందం సభ్యులు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు నివేదించారు. ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధులు అధికంగా ఉన్నందున వాటి మూలాలు కనుగొనేందుకు గతేడాది నవంబరులో ఇండియన్ కౌన్సెల్ అఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్-డిపార్టుమెంట్ అఫ్ హెల్త్ రీసెర్చ్ విభాగం) మూడేళ్ల కాలపరిమితితో ప్రత్యేకంగా రూ.6.2 కోట్లను గ్రాంటు రూపంలో ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవ మేరకు ఐసిఎంఆర్ సానుకూలంగా స్పందించింది. సీనియర్ నెఫ్రాలజిస్ట్ ప్రొఫెసర్ తాతపూడి రవిరాజు మెంటార్‌గా అంధ్ర వైద్య కళాశాల నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ జి.ప్రసాద్ ప్రిన్సిపల్ ఇన్విస్టిగేటర్‌గా పరిశోధన ప్రారంభమైంది. శాస్త్రవేత్తలు,



సాంకేతిక నిపుణులతో ప్రత్యేకంగా ఏర్పడిన బృందం ఉద్దాన ప్రాంత స్థానికులను కలుసుకుంటోంది. ఇప్పటివరకు సుమారు 1,500 మంది నుంచి రక్త, మూత్ర నమూనాలను సేకరించింది. వీటిని పలాసలోని కిడ్నీ రీసెర్చ్ కేంద్రంలో తొలుత భద్రపరిచి, ఆ తర్వాత తగిన జాగ్రత్తలతో కేజీహెచ్ లో ఉన్న ల్యాబ్ కు తరలిస్తున్నారు. ఐసీఎంఆర్ ఆమోదం తెలిపిన మేరకు విశాఖ కేజీహెచ్ లో సెంట్రిఫ్యూజ్ లు, డీప్ ఫ్రీజర్లు, శాంపిల్ స్టోరేజీ సిస్టమ్స్, అనలిటకల్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఫీల్డ్ శాంపిలింగ్ కిట్లు ఈ ల్యాబ్ లు ఉన్నాయి. సుమారు రూ.80 లక్షలతో కొనుగోలుచేసిన అత్యాధునిక పరికరాలు/ యంత్రాలను బయో సేఫ్టీ ప్రమాణాలకు ల్యాబ్ లో ఏర్పాటయ్యాయి.

బయో మార్కర్స్ టెస్టింగ్ ద్వారా కిడ్నీ బాధితులను ప్రాథమిక దశలోనే అతి త్వరగా గుర్తించేందుకు వీలుందని మెంటార్ డాక్టర్ రవిరాజ్, ప్రిన్సిపల్ ఇన్విస్టిగేటర్ డాక్టర్ జి. ప్రసాద్ వెల్లడించారు. మూత్ర నమూనాలను 'బయో మార్కర్ విధానంలో పరీక్షించడంవల్ల రానున్న మూడు, నాలుగు సంవత్సరాల్లో కిడ్నీ వ్యాధుల బారినపడేందుకు అవకాశం ఉన్నట్లయితే సూక్ష్మ స్థాయిలో తెలిసిపోతుందని వివరించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మూకుమ్మడిగా ఇటువంటి పరీక్షలు చేయడం ఇదే తొలిసారి అని చెప్పారు. మూత్ర నమూనాల సేకరణలో బాధితుల కుటుంబ నేపథ్యం, ఇతర అంశాలను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ఈ ఈ పరీక్షల ద్వారా రానున్న మూడు, నాలుగేళ్లలో కిడ్నీ సమస్య వచ్చే అవకాశం ఉందా? లేదా? వస్తే ఏ స్థాయిలో వచ్చేందుకు అవకాశాలున్నాయి? అన్న వాటిపై స్పష్టత వస్తుందని వైద్యులు వెల్లడించారు. ఈ ఫలితాల ఆధారంగా రోగులు తగిన జాగ్రత్తలతో వ్యవహరించేందుకు, వైద్యాన్ని అందించేందుకు సులువవుతుందని తెలిపారు. దీనివల్ల వ్యాధి ముదరకుండా... కిడ్నీలు చెడిపోకుండా ఉండేందుకు వీలుంది. ఆర్ఎన్పీ సీక్వెన్సింగ్ విధానంలో జన్యుపరమైన పరీక్షలు కూడా ఈ పరిశోధనలో భాగంగా చేస్తామని తెలిపారు.

========================

# కిలారు రాజేష్ కు ఎందుకంత ప్రాధాన్యం

విజయవాడ, ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

రాజకీయాలలో అవసరాలు మాత్రమే ఉంటాయి. ఎప్పటికీ అయ్యేది ప్రస్తుతమో అనే సామెత తీరుగానే అవి సాగిపోతుంటాయి. కానీ కొంతమంది వీటికి విరుద్ధంగా ఉంటారు. అవసరాలు కాకుండా ఆత్మీయత అనే ధోరణిలో పని చేస్తుంటారు. నాది అని కాకుండా.. మనది అనే కోణంలో అడుగులు వేస్తుంటారు. స్నేహం కోసం చివరికి తమను తాము కూడా లెక్క చేయరు. అటువంటివారు ఎటువంటి గుర్తింపును కోరుకోరు. ఎక్కడో మూలన ఉండిపోతారు. కానీ వెలుగులోకి వస్తే మాత్రం ఉదయించే సూర్యుడు కంటే ఎక్కువగా ప్రజ్వలిస్తుంటారు. ఈ ఉపమానం ఈ నాయకుడికి నూటికి నూరు శాతం సరిపోతుంది. ఆయన ఎవరు.. ఎందుకింత చర్చ జరుగుతోంది.. అనే ప్రశ్నలకు సమాధానం ఈ కథనం. ఆయన పేరు కిలారు రాజేష్. తెలుగుదేశం పార్టీలో జనరల్ సెక్రెటరీగా నియమితులయ్యారు. సాధారణంగా ఈ స్థాయికి రావాలంటే తెలుగుదేశం పార్టీలో చాలా కష్టపడాలి. చిన్న వయసులోనే ఆయనకు ఈ పదవి రావడం ఒకరకంగా వరమైతే.. ఆయన పడిన కష్టానికి లభించిన గౌరవం. నారా లోకేష్, కిలారు రాజేష్ మధ్య బలమైన స్నేహం ఉంది. వీరిద్దరూ ఒకే స్కూల్లో చదువుకున్నారు. అలా ఏర్పడిన స్నేహం చివరికి రాజకీయాలకు దారితీసింది. రాజకీయాలలో కూడా నాలా లోకేష్ కు నమ్మిన బంటుగా కిలారు రాజేష్ ను ఆవిర్భవించేలా చేసింది. 2012లో తెలుగుదేశం పార్టీలో చేరారు రాజేష్. అప్పటికి ఇంకా తెలుగుదేశం పార్టీ అధికారం లో లేదు. తెలంగాణ ఉద్యమం వల్ల ప్రత్యేకమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. ఇలాంటి స్థితిలో పార్టీలో ప్రవేశించిన రాజేష్.. నారా లోకేష్ కు నమ్మిన బంటుగా మారిపోయారు. 2014లో ఏపీలో తెలుగుదేశం అధికారంలోకి రావడంలో రాజేష్ కీలకపాత్ర పోషించారు. ముఖ్యంగా యువతను పార్టీకి దగ్గరగా చేశారు. నారా లోకేష్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత కిలారు రాజేష్ కీలకంగా వ్యవహరించారు. 2019లో పార్టీ ఓడిపోయిన తర్వాత రాజేష్ మరింత పట్టుదలతో పనిచేయడం మొదలు పెట్టారు. చంద్రబాబు జైలుకు వెళ్లడం తో లోకేష్ మీద ఒత్తిడి పెరిగిపోయింది.. ఈ నేపథ్యంలో నారా లోకేష్ కు అండగా నిలబడ్డారు రాజేష్. పార్టీ పెద్దలతో మంతనాలు జరిపారు. ఏపీలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు నారా లోకేష్ కు వివరించారు. వైసిపి చేస్తున్న కుట్రలను ఎప్పటికప్పుడు ఎండగట్టారు. తెర ముందుకు రాకపోయినప్పటికీ.. తెర వెనుక ఎంత చేయాలో అంతచేశారు రాజేష్. నారా లోకేష్ యువ గళం పేరుతో చేసిన పాదయాత్రకు కర్త కర్మ క్రియ రాజేష్ అంటే అతడి స్థాయి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. 3000 కిలోమీటర్ల పాటు లోకేష్ పాదయాత్ర జరిగితే.. ప్రారంభం నుంచి చివరి వరకు రాజేష్ ఆయన వెంట ఉన్నారు. ప్రజా సమస్యలను గుర్తించడంలో.. ప్రజలకు నారా లోకేష్ ను మరింత చేరువ చేయడంలో రాజేష్ కీలక పాత్ర పోషించారు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ రాజేష్ ఎటువంటి పదవిని కోరుకోలేదు. అధికారంలో లేనప్పుడు ఎలా అయితే ఉన్నారో.. ఇప్పుడు కూడా అలానే ఉన్నారు. అతడి నిరాడంబరతను గుర్తించిన పార్టీ సుప్రీమ్ చంద్రబాబు నాయుడు.. జనరల్ సెక్రటరీ పదవితో అతడి సేవలను గుర్తించారు.. దీంతో రాజేష్ సేవలను మరింత ఉపయోగించుకోవాలని చంద్రబాబు భావించి ఈ పదవి కట్టబెట్టారు. జనరల్ సెక్రెటరీ పదవి వచ్చినప్పటికీ రాజేష్ డౌన్ టు ఎర్త్ లాగానే ఉన్నారు. నారా లోకేష్ కు నమ్మిన బంటు లాగానే సాగుతున్నారు..విలువలు పాటించే వారికి పదవి అవసరం లేదు. పార్టీ మాత్రమే ముఖ్యం అనుకునే వారికి ఎటువంటి హోదా అవసరం లేదు. కొంతమంది ముందు గౌరవం కూడా తగ్గిపోతుంది. పదవి కూడా తన స్థాయి తగ్గించుకుంటుంది. ఎందుకంటే మహోన్నతమైన వ్యక్తిత్వం ముందు మిగతావన్నీ చిన్న ఇసుక రేణువుల మాదిరి లాంటివే కదా.. ఈ ఉపమానం నూటికి నూరు శాతం కాదు కోటి శాతం కిలారు రాజేష్ కు వర్తిస్తుంది.

# సీ ఓటర్ సర్వే.. పుంజుకోని వైసీపీ.. ఏకపక్షంగా కూటమి

విజయవాడ, ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతోంది. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. జగన్మోహన్ రెడ్డి సైతం పదేపదే ఇదే హెచ్చరిస్తూ వస్తున్నారు. ఇప్పటికే రెండేళ్లు గడిచిపోయిందని.. మరో రెండేళ్లు ఇట్టే గడిచిపోతే వచ్చేది మన ప్రభుత్వమేనని గట్టిగానే చెబుతూ వచ్చారు. అయితే గతంలోనే వై నాట్ 175 అన్న నినాదం ఇచ్చి చతికిల పడింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి మరోసారి తమదే అధికారం అని చెబుతున్న మాటలు విశ్వాసానికి నోచుకోలేదు. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిని తెలుసుకొని మాట్లాడుతున్నారా? లేకుంటే అతి ధీమాతో ఈ వ్యాఖ్యలు చేస్తున్నారా? అనే అనుమానాలు ఉన్నాయి. సరిగ్గా ఇటువంటి సమయంలోనే సి ఓటర్ సంస్థ చేపట్టిన సర్వే సంచలనంగా మారింది. ఏపీలో ప్రభుత్వ పనితీరు, ప్రతిపక్షం పనితీరుపై గత కొద్దిరోజులుగా సర్వే చేసింది సి ఓటర్ . దానికి సంబంధించిన ఫలితాలు మైండ్ బ్లాక్ అయ్యేలా ఉన్నాయి. 2014లో తెలుగుదేశం కూటమి ఘన విజయం సాధించింది. జనసేన, బిజెపితో కలిసి పోటీ చేసింది. అప్పుడు ఆ మూడు పార్టీలకు 55.3% ఓట్లు వచ్చాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 39.4% ఓట్లు వచ్చాయి. ఎన్నికలు జరిగి దాదాపు రెండేళ్లు అవుతోంది. అయితే కూటమి ప్రభుత్వం పట్ల ప్రజా వ్యతిరేకత ప్రారంభం అయింది అని జగన్మోహన్ రెడ్డి తో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు గట్టిగానే చెబుతున్నారు. ప్రజల్లోకి ఆ ప్రచారాన్ని బలంగా తీసుకెళ్తున్నారు. అయితే తాజాగా సి ఓటర్ సంస్థ ఒక సంచలన సర్వేను బయటపెట్టింది. ఇప్పటికి ఇప్పుడు ఎన్నికలు పెడితే కూటమి పార్టీలకు గతం కంటే ఎక్కువ ఓట్లు వస్తాయి అన్నది దీని సారాంశం. ఏకంగా 57.5% ఓట్లను కూటమి దక్కించుకుంటుందన్నది ఈ సర్వేలో తేలింది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 37.5% మాత్రమే ఓట్లు దక్కుతాయని తేల్చింది. ఈ లెక్కన ఆ కూటమి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మధ్య ఏకంగా 20% ఓట్ల తేడా కనిపిస్తోంది. అయితే మధ్యలో బిజెపి లేకపోయినా.. టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తే ఆ కూటమిదే విజయం అని తేల్చింది ఈ సర్వే. ప్రస్తుతం ఈ సర్వే ను వైరల్ చేస్తున్నారు టిడిపి కూటమి శ్రేణులు. అయితే ఈ సర్వే చెప్పిందని కాదు కానీ.. తెలుగుదేశం పార్టీతో జనసేన కొనసాగిన క్రమంలో ఆకూటమిదే విజయం అన్న విశ్లేషణలు ఉన్నాయి. ఇదివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి ఇదే విషయాన్ని చెప్పారు.. తాజాగా విశ్లేషకుడు ముసుగులో ఉండవల్లి అరుణ్ కుమార్ కూడా దీనినే తేల్చారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు కరిగిపోయింది. ఆ పార్టీకి సరైన నాయకత్వం కూడా లేదు. చాలా నియోజకవర్గాల్లో ఆ పార్టీ పరిస్థితి దయనీయంగా ఉంది. ఇప్పుడు తాజా సర్వేలో అదే స్పష్టమైంది. చూడాలి మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో..

# బీటెక్ రవికి తిప్పలు తప్పవా

కడప, ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

పులివెందుల నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ముఖ్యంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కు ఇది బలమైన కోటగా పేరుంది. ఈ నేపథ్యంలో ఈ నియోజకవర్గంలో జగన్‌ను ఓడించడం తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. గత ఎన్నికల సమయంలోనే ఈ సీటుపై టిడిపి గట్టిగా దృష్టి పెట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ప్రభావం తగ్గినా, పులివెందులలో మాత్రం జగన్‌కు ఉన్న పట్టు స్పష్టంగా కనిపించింది.వచ్చే ఎన్నికల నాటికి ఎట్టి పరిస్థితుల్లోనైనా ఈ నియోజకవర్గాన్ని తమవైపు తిప్పుకోవాలని టిడిపి వ్యూహాలు రచిస్తోంది. దీనికోసం అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోంది. ముఖ్యంగా రైతులకు సాగునీటి సదుపాయం అందించేందుకు చర్యలు చేపడుతోంది. పట్టిసీమ ప్రాజెక్ట్ నుంచి కూడా నీటిని పులివెందులకు చేరవేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదే సమయంలో ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వం కృషి చేస్తోంది.అయితే, కేవలం అభివృద్ధి పనులు మాత్రమే సరిపోవని టిడిపి నాయకత్వం భావిస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని పెంచడం, కార్యకర్తలను చైతన్యపరచడం కూడా అంతే ముఖ్యమని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే పులివెందుల ఇన్చార్జ్‌గా ఉన్న బీటెక్ రవి ( పనితీరుపై పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కడప పర్యటనలో ఆయన రవికి నేరుగా సూచనలు చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇంకా, మంత్రి నారా లోకేష్కూడా పార్టీ పరిస్థితిని సమీక్షించినప్పుడు పులివెందులలో పనితీరు ఆశించినంతగా లేదని ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో విజయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నప్పుడు ఇప్పటి నుంచే కఠినంగా శ్రమించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి కొంతమేర విజయం సాధించింది. ముఖ్యంగా ఎంపీటీసీ ఎన్నికల్లో గెలుపు సాధించడం, అలాగే బీటెక్ రవి కుటుంబానికి చెందిన అభ్యర్థి విజయం సాధించడం పార్టీకి కొంత ఉత్సాహాన్ని ఇచ్చింది. దీంతో నియోజకవర్గంలో



తమ ప్రభావం పెరుగుతోందని టిడిపి భావిస్తోంది.అయితే, పులివెందులలో వైఎస్ కుటుంబానికి ఉన్న అనుబంధం, అభిమాన వర్గం ఇప్పటికీ బలంగా ఉంది. ఈ కారణంగా అక్కడ రాజకీయ పరిస్థితులు అంత సులభంగా మారే అవకాశం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అందుకే నిరంతరం ప్రజల మధ్య ఉండటం, పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేయడం అత్యంత కీలకమని టిడిపి నాయకత్వం భావిస్తోంది. ఈ పరిస్థితుల్లో బీటెక్ రవి మరింత చురుకుగా వ్యవహరించి పార్టీ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. లేకపోతే వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడం కష్టసాధ్యమవుతుందని రాజకీయ పరిశీలకులు సూచిస్తున్నారు. పులివెందులలో వచ్చే ఎన్నికలు ఆసక్తికర పోరాటానికి వేదిక కావడం ఖాయం అని చెప్పవచ్చు.

# రక్తసంబంధం వర్సెస్ రాజకీయ పంతం

హైదరాబాద్,ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రాంతీయ రాజకీయాలు ఇప్పుడు ఒకే రకమైన వారసత్వ యుద్ధం చుట్టూ తిరుగుతున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నా.. అగ్రనేతల కుటుంబాల్లోని అన్నాచెల్లెళ్ల మధ్య తలెత్తిన విభేదాలు పార్టీల ఉనికిని, ఉమ్మడి ఓటు బ్యాంకును ప్రమాదంలోకి నెడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ , తెలంగాణలో భారత్ రాష్ట్ర సమితి ఎదుర్కొంటున్న ఈ చిత్రమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యను పరిష్కారం చేసుకోవడం వారి వల్ల కావడం లేదు. తెలుగు రాజకీయాల్లో వైఎస్సార్, కేసీఆర్ కుటుంబాలకు ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అన్న వెన్నంటి నిలిచిన చెల్లెళ్లు, ఇప్పుడు అదే అన్నలకు రాజకీయంగా సవాల్ విసురుతున్నారు. ఏపీలో వైఎస్ జగన్ జైలులో ఉన్నప్పుడు షర్మిల పాదయాత్ర చేసి పార్టీని కాపాడితే, తెలంగాణలో ఉద్యమ సమయంలో కవిత సాంస్కృతిక సారథిగా నిలిచారు. అయితే, నేడు ఏపీలో జగన్-షర్మిల మధ్య ఆస్తుల గొడవలు, రాజకీయ విభేదాలు బహిరంగమై కోర్టుల వరకు వెళ్లగా.. తెలంగాణలో కేటీఆర్-కవిత మధ్య ఆధిపత్య పోరు .. కవిత సొంత పార్టీ దిశగా వెళ్లింది. వైసీపీలో జగన్, షర్మిల మధ్య పోరు కేవలం రాజకీయమైంది మాత్రమే కాదు, కుటుంబ ఆస్తుల పంపకాల్లో తలెత్తిన విభేదాలు కూడా దీనికి ఆజ్యం పోశాయి. తల్లి విజయమ్మ కూడా షర్మిల పక్షాన నిలబడటం పార్టీ కేడర్‌లో అయోమయాన్ని సృష్టించింది. అటు బీఆర్ఎస్‌లోనూ కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతారన్న ప్రచారం జరిగిన ప్రతిసారీ కవిత వర్గం అసంతృప్తి వ్యక్తం చేయడం, తాజాగా ఆమె కొత్త పార్టీ పెట్టబోతూండటం పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది. కుటుంబ సభ్యుల మధ్య ఉండే రహస్యాలు, లోపాలు రాజకీయ ప్రత్యర్థులకు బలమైన అస్త్రాలుగా మారుతున్నాయి. ఏపీలో షర్మిల చేసే విమర్శలను టీడీపీ, జనసేన తమకు అనుకూలంగా మలుచుకుంటుంటే.. తెలంగాణలో కవిత అరెస్ట్ లేదా ఆమెపై వచ్చే ఆరోపణలను కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్ , ప్రస్తుత పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీయడానికి వాడుకుంటున్నాయి. “ఇంటిని చక్కదిద్దుకోలేని వారు రాష్ట్రాన్ని ఏం చక్కదిద్దుతారు అనే విమర్శలను ఈ రెండు పార్టీలు ఎదుర్కోవాల్సి వస్తోంది.ప్రాంతీయ పార్టీలు ప్రధానంగా ఒక బలమైన నాయకుడి చుట్టూ, ఆ కుటుంబం చుట్టూ కేంద్రీకృతమై ఉంటాయి. అన్నాచెల్లెళ్లు విడిపోవడం వల్ల ఆ కుటుంబానికి ఉన్న సింపతీ ఓటు బ్యాంకు రెండుగా చీలిపోతుంది. ఏపీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు జగన్, షర్మిల మధ్య నలిగిపోతుంటే.. తెలంగాణలో కేసీఆర్ వారసులుగా కేటీఆర్, కవితలో ఎవరిని నమ్మాలో తెలియక కేడర్ నిరాశలో ఉంది. ఈ చీలిక అంతిమంగా అధికార పక్షాలకు వరంగా మారుతోంది. నేతల మధ్య గొడవలు కేవలం పైస్థాయిలోనే ఉండవు, అవి గ్రామ స్థాయి కార్యకర్తల వరకు చేరుతాయి. వారసత్వ పోరు ఎప్పుడూ ప్రాంతీయ పార్టీల బలహీనతకే దారితీసింది. అన్నాచెల్లెళ్ల ఈ సవాళ్లు సద్దుమణగకపోతే.. రెండు రాష్ట్రాల్లోనూ బీఆర్ఎస్, వైసీపీలు తమ ఉనికిని కాపాడుకోవడం కష్టతరమే. కుటుంబాల్లోని చిచ్చు.. రాజకీయంగా ప్రత్యర్థులకు పెరటిలో పండగలా మారుతుందనడంలో సందేహం లేదు.

# పాకిస్తాన్ లో రోజు ధురంధర్ సినిమానే...

లాహోర్,ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

ఎవరో వస్తున్నారు.. అందరూ చూస్తుండగానే కాల్చి చంపేసి వెళ్తున్నారు. క్షణంలోనే ఇదంతా జరిగిపోతోంది. చనిపోయిన వాళ్ళు అమాయకులు కాదు. గొప్ప గొప్ప మేధావులు అంతకంటే కాదు. వారంతా ఉగ్రవాదులు. వారి నర నరాన ఉగ్రవాదాన్ని జీర్ణించుకున్నవారు.. చాందస తత్వాన్ని ఒంట పట్టించుకున్న వారు.. విద్రోహ చర్యలకు పాల్పడుతూ.. భారతదేశంలో అశాంతిని కలుగజేసిన ముష్కరులు.. అటువంటివారు ఒక్కొక్కరుగా కన్నుమూస్తున్నారు.తదేగా పాకిస్తాన్లో లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు చెందిన కో ఫౌండర్ అమీర్ హంజా పై పాకిస్తాన్లో కాల్పులు జరిగాయి. దీంతో అతడు కన్నుమూశాడని వార్తలు వచ్చాయి. తీవ్రంగా గాయాలు కావడంతో.. అతడిని ఎక్కడికి తీసుకెళ్లారు.. అతడు ఏమైపోయాడు అనే అంశాలపై ఇంతవరకు క్లారిటీ రాలేదు.. కాకపోతే పాకిస్తాన్లో అమీర్ చాలా సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడు. అతనికి అక్కడి ప్రభుత్వం రక్షణ కల్పిస్తోంది. పేరు మోసిన ఉగ్రవాద సంస్థకు సహ వ్యవస్థాపకుడిగా ఉన్న అతడు పాకిస్తాన్లో స్వేచ్ఛగా తలదాచుకోవడం భారత ఆరోపణలకు బలం చేకూర్చుతోంది. పాకిస్తాన్లో ప్రపంచంలో అత్యంత తీవ్రమైన ఉగ్రవాద సంస్థలకు నాయకత్వం వహిస్తున్నవారు నివాసం ఉంటున్నారు. అనేక ఆధారాలతో భారత్ దీనిని నిరూపించినప్పటికీ అమెరికా, చైనా మోకాలడ్డుతున్నాయి.పాకిస్తాన్లో తలదాచుకుంటున్న ఉగ్రవాదులు ఇటీవల కాలంలో వరుసగా కన్నుమూస్తున్నారు. మూడు సంవత్సరాలుగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, హిజ్ బుల్ ముజాహిద్ వంటి ప్రమాదకరమైన గ్రూపులకు సంబంధించిన ఉగ్రవాదులను గుర్తు తెలియని వ్యక్తులు పాకిస్థాన్ లో మట్టుపెట్టారు.. జైషే మహమ్మద్ ఉగ్రవాద గ్రూపుకు చెందిన మహమ్మద్ తాహిర్ అన్వర్, లష్కరే తోయిబా ఉగ్రవాద గ్రూప్నకు చెందిన ఖతల్, కలుస్తాను కమాండో ఫోర్స్ చీఫ్ పరంజిత్ సింగ్.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతోమంది పాకిస్థాన్ లో కాలగర్భంలో కలిసిపోయారు. ప్రమాదకరమైన ఉగ్రవాదులను అజ్ఞాత వ్యక్తులు చంపుతున్న తీరు చూస్తుంటే అది ముమ్మాటికి దురంధర్ సినిమాను గుర్తు చేస్తోంది. ఆ అజ్ఞాత వ్యక్తులు ఎవరు? వారి వెనుక ఉన్నది ఎవరు? పాకిస్తాన్లో ఎలా ప్రవేశించారు? ఉగ్రవాదులను ఎలా చంపుతున్నారు? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. దాని వెనుక ఉన్నది ఎవరనే విషయాన్ని ప్రముఖంగా వివరించాల్సిన పని కూడా లేదు.ఉగ్రవాదులను ఇలా ఏరి వేయడం వల్ల భారత్ ఊపిరి పీల్చుకుంటున్నది. గతంతో పోల్కి చూస్తే ఉగ్రవాదుల రాకపోకలు తగ్గిపోయాయి. సరిహద్దుల్లో భారత్ అత్యంత కట్టుదిట్టంగా పహారా కాస్తోంది. ఉగ్రవాదుల అలికిడి కనిపిస్తే చాలు మన సైన్యం దాడులు చేస్తోంది. ఏకపక్షంగా దూసుకుపోయి.. మరోసారి భారత్ మీద దాడి చేయాలని ఆలోచనను తుంచేస్తోంది.. ఒకప్పటి మాదిరిగా పాకిస్తాన్ దేశానికి భారత్ భయపడడం లేదు. చర్చల పేరుతో కాలయాపన చేయడం లేదు. గన్నుకు గన్ను.. తూటాకు తూటా.. ప్రాణానికి పదులకొద్ది ప్రాణాలు అనే సూత్రాన్ని అమలు చేస్తోంది. అందువల్లే ఉగ్రవాదుల అసలు రంగు బయటపడుతోంది.

# టార్గెట్ వైసీపీ...

కాకినాడ, ఏఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ పార్టీ నేతలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గట్టిగా ఎదుర్కోవాలని సూచించారు. పార్టీ అధికార ప్రతినిధులతో సమావేశమైన పవన్ వారికి కీలక సూచనలు చేశారు. తాను ఒక్కడినే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవడం కాదు.. మిగతా పార్టీ నేతలు కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని కూడా సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విమర్శలకు ఇచ్చి పడేయాలని సూచించారు. అలాగని ఇష్టారాజ్యంగా మాట్లాడవద్దని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల మాదిరిగా బూతులు వద్దని సూచించారు. కూటమి పార్టీలో జనసేన ఒక భాగస్వామ్యం అని.. కూటమి అంటే ఒక్క తెలుగుదేశం మాత్రమే కాదు అని.. అందుకే ప్రభుత్వం పై విమర్శలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తే గట్టిగానే బదులు ఇవ్వాలని పవన్ కళ్యాణ్ తాజాగా ఆదేశాలు ఇవ్వడం విశేషం.కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతోంది. మరో మూడేళ్ల గడువు మాత్రమే ఉంది. కూటమి కలిసికట్టుగా 15 సంవత్సరాలు పాటు ఉండాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. అయితే జనసేనలో పవన్ ఒక్కరే మాట్లాడుతున్నారన్న విమర్శ ఉంది. పైగా కూటమిలో జనసేన నేతలు అంత కంఫర్ట్ గా లేరన్న కామెంట్స్ కూడా ఉన్నాయి. వాటిని ఎప్పటికప్పుడు చెక్ చెబుతూ వచ్చారు పవన్ కళ్యాణ్. కనీస స్థాయిలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఛాన్స్ ఇవ్వదలుచుకోలేదు. ముఖ్యంగా రెండు పార్టీల మధ్య చిచ్చుపెట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేయని ప్రయత్నం లేదు. జనసేన నేతలతోనే ఈ ప్రయోగాలు చేసి విఫలమైంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అటువంటి నేతలను పవన్ కళ్యాణ్ సాగనంపేసారు కూడా. చాలామంది నేతలు బయటకు వెళ్లిపోయారు. అది కూడా పవన్ కళ్యాణ్ హెచ్చరికతోనే. ఇష్టం ఉంటే ఉండండి.. లేకపోతే వెళ్లిపోండి అని పవన్ సూచించేసరికి.. టిడిపితో చిచ్చు పెట్టాలనుకున్న నేతలంతా జనసేనను విడిచిపెట్టి వెళ్లిపోయారు.అయితే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మొన్నటి ఎన్నికలకు ముందు, తరువాత, ఇప్పుడు అదే స్టాండ్ తో ముందుకు వెళ్తున్నారు. ఎక్కడ వెనక్కి తగ్గిన దాఖలాలు లేవు. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీతో పొత్తు వద్దని చాలామంది నేతలు వాదించారు. అటువంటి నేతలను లెక్క చేయలేదు. వెళ్ళిపోతే వెళ్ళిపోవచ్చు అని సూచించేసరికి అప్పట్లో కొంతమంది బయటకు వెళ్లిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా చాలామంది నేతలు చిచ్చుపెట్టే ప్రయత్నం చేశారు. అటువంటి వారికి కూడా చెక్ పెట్టేశారు పవన్ కళ్యాణ్. అయితే ఇప్పటికీ కొంతమంది జనసేన నేతల వైఖరి మారడం లేదు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసుకునేందుకు ఇష్టపడడం లేదు. ప్రభుత్వం అంటే కేవలం ముఖ్యమంత్రి పదవి అన్నట్టు ఉంది కొంతమంది నేతల అభిప్రాయం. అందుకే కూటమితో మమేకమై పని చేయలేకపోతున్నారు. అటువంటి వారికి గట్టి హెచ్చరికలు పంపారు పవన్ కళ్యాణ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏమైనా తప్పుడు మాట్లాడితే గట్టిగానే రిప్లై ఇవ్వండి.. పదునైన మాటలతో దాడి చేయండి కానీ బూతులు మాట్లాడవద్దని చెప్పారు పవన్. ఇకనైనా జనసేన నేతలు గట్టిగా మాట్లాడతారా? లేదా? అన్నది చూడాలి.

# ప్రాణాలు తీస్తున్న స్లీపర్ బస్సులు

హైదరాబాద్, ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

హైదరాబాద్ మహానగరంలో నడి రోడ్డుపై స్లీపర్ బస్ తగలబడిపోయింది. ప్రయాణికులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉంటే కూకట్‌పల్లి- కేపీహెచ్‌బీ రహదారిపై ఈ దుర్ఘటన జరిగింది. ఇది ప్రయాణికులను, స్థానికులను భయాందోళనలకు గురి చేసింది. ఈ ఘటన కేవలం ఒక ప్రమాదంగానే కాకుండా దేశంలో నడుస్తున్న స్లీపర్ బస్‌ల భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. శుక్రవారం రాత్రి మియాపూర్ నుంచి పాలకొల్లుకు బయల్దేరిన శ్రీ దుర్గా మహేశ్వరి ట్రావెల్స్ కు చెందిన ఏసీ స్లీపర్ బస్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కేపీహెచ్‌బీ పరిధిలోని పద్మావతీ ప్లాజా బస్ స్టాప్, మెట్రో పిల్లర్ 734 సమీపంలోకి రాగానే బస్ డ్రైవర్ క్యాబిన్ నుంచి దట్టమైన పొగలు రావడం గమనించాడు. వెంటనే డ్రైవర్, సహాయకుడు అప్రమత్తమయ్యారు. బస్‌ను పక్కకు నిలిపివేసి అందులోని 18 మంది ప్రయాణికులను వెంటనే కిందకు దించేశారు. ప్రయాణికులు కిందకు దిగిన కొద్ది నిమిషాల్లోనే మంటలు బస్ అంతటా వ్యాపించి, వాహనం పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేసినప్పటికీ బస్ పూర్తిగా కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసినప్పటికీ బస్ అస్తిపంజరంలా మారిపోయింది. ప్రాథమిక సమాచారం మేరకు ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ లేదా ఏసీ యూనిట్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యలే ఈ ప్రమాదానికి కారణమని అధికారులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా స్లీపర్ బస్‌ల డిజైన్‌పై తీవ్ర విమర్శలు ఉన్నాయి. వీటిని కొన్ని దేశాలు డెత్ బస్‌లుగా అభివర్ణిస్తారు. స్లీపర్ బస్సుల్లో బెర్తుల మధ్య ఉండే గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉంటాయి. ప్రమాదం జరిగినప్పుడు ప్రయాణికులు



త్వరగా బయటకు రావడానికి వీలుపడదు. సాధారణ బస్సులతో పోలిస్తే స్లీపర్ బస్సుల్లో ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు అందుబాటులో ఉండం తక్కువ. పైగా ఉన్న ఎగ్జిట్‌లు కూడా బెర్తుల వల్ల మూసుకుపోయే అవకాశం ఉంది. కూకట్‌పల్లి ఘటనలో డ్రైవర్ అప్రమత్తమవ్వడం, ప్రయాణికులు మెళకువగా ఉండటం వల్ల పెను ప్రమాదం తప్పింది. కాని గతంలో జరిగిన ప్రమాదాలు చూస్తే ప్రయాణికులు గాఢ నిద్రలో ఉండటం వల్ల ఏదైనా జరిగితే వెంటనే స్పందించే సమయం చాలా తక్కువగా ఉంటుంది. పై బెర్తుల నుంచి కిందకు దిగి బయటకు రావడం అత్యవసర సమయంలో కష్టమవుతుంది. భారత్‌లో స్లీపర్ బస్సులు విరివిగా వాడుకలో ఉన్నప్పటికీ అనేక అభివృద్ధి చెందిన దేశాలు వీటిని నిషేధించాయి. చైనా ప్రభుత్వం వీటిని 2012లోనే నిషేధించింది. ఉత్పత్తి, రిజిస్ట్రేషన్లపై పూర్తిగా బ్యాన్ వేశారు. 2012, 2011లో జరిగిన ఘోర ప్రమాదాల్లో దాదాపు 77 మంది చనిపోయారు. దీంతో చైనా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జర్మనీలో కూడా 2006 నుంచి స్లీప్ కోచ్‌లను నిషేధించారు. బస్ కదులుతున్నప్పుడు సీటు బెల్ట్ పెట్టుకోవాలని అక్కడి రూల్. అయితే స్లీపర్ పొజిషన్‌లో అది వీలుపడదని తేలడంతో బ్యాన్ వేశారు యూకేలో 2000 నుంచి నిషేధం ఉంది. కేవలం కొన్ని ప్రత్యేక టూరిస్ట్ కోచ్‌లకు మాత్రమే పరిమిత అనుమతి ఉంది. వియత్నాంలో పూర్తిగా నిషేధం లేకపోయినా కొండ ప్రాంతాల్లో, కొన్ని ప్రధాన హైవేలపై స్లీపర్ బస్‌ల రాకపోకలపై కఠిన ఆంక్షలు విధించారు. భారత్‌లో చాలా ప్రాంతాల్లో స్లీపర్ బస్‌లు ప్రమాదాల బారిన పడుతున్నాయి. రోజూ ఏదో ప్రాంతంలో స్లీపర్ బస్‌లు ప్రమాదానికి గురి అవుతున్న వార్తలు చూస్తున్నాం. మేజర్ యాక్సిడెంట్ జరిగినప్పుడు అధికారులు, ప్రభుత్వాలు హడావిడి చేయడమే తప్ప వాటిపై సీరియస్‌గా చర్యలు తీసుకున్న ఒక్క ఘటన కూడా లేదు. దీంతో ఉల్లంఘనలు, ప్రమాదాలు సర్వసాధారణమైపోయాయి. పీహెచ్‌బీ ఘటనలో 18 మంది ప్రాణాలతో బయటపడటం కేవలం డ్రైవర్ సమయస్ఫూర్తి వల్ల జరిగిన అదృష్టం మాత్రమే. కానీ ప్రతి సారీ అదృష్టం తోడు ఉండకపోవచ్చు. అందుకే ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకొని సరైన చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# యువనాయకత్వం...

విజయవాడ, ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇటీవల వేగంగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కూటమికి నాయకత్వం వహిస్తున్న తెలుగుదేశం పార్టీ తన వ్యూహాలను క్రమబద్ధంగా అమలు చేస్తూ ముందుకు సాగుతోంది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న పార్టీ జాతీయ ,రాష్ట్ర కమిటీలను తాజాగా ప్రకటించడం ద్వారా కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఈ ప్రక్రియలో నారా లోకేష్ కి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు ఇవ్వడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే గత మహానాడు సమయంలో లోకేష్‌కు ఈ బాధ్యతలు ఇవ్వవచ్చని చర్చలు జరిగినా, ఈసారి మహానాడు ముందుగానే అధికారికంగా ప్రకటించడం గమనార్హం. దీంతో పార్టీ వ్యవహారాలపై లోకేష్‌కు మరింత పట్టు వచ్చినట్లు స్పష్టమవుతోంది. ఈసారి మహానాడు సమావేశంలో ఆయన కొత్త హోదాలో పాల్గొనడం ద్వారా పార్టీపై తన ప్రభావాన్ని మరింత పెంచుకునే అవకాశముంది. ఇక జూన్ నెలలో టీడీపీ కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకోనుండటం కూడా కీలక అంశంగా మారింది. ఈ నేపథ్యంలో మంత్రి వర్గ విస్తరణ పై పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. సరైన సమయం చూసుకుని ఈ మార్పులు చేపట్టే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. పార్టీ కమిటీలలో చేసిన మార్పుల మాదిరిగానే, ప్రభుత్వం లో కూడా కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కూటమి మంత్రివర్గంలో ఇప్పటికే కొత్తవారికి కొంత ప్రాధాన్యత ఉన్నప్పటికీ, రాబోయే మార్పుల్లో మరింత చురుకుగా పనిచేసే నాయకులను తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. ప్రజల్లో ప్రభుత్వ కార్యక్రమాలను బలంగా ప్రచారం చేయగలిగే నాయకులను ఎంపిక చేయడం ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. పనితీరు ఆధారంగా కొంతమంది సీనియర్ మంత్రులకు మార్పులు జరిగే అవకాశమూ ఉన్నట్లు సమాచారం. పార్టీ పదవులైనా, ప్రభుత్వ పదవులైనా యువతకు, కొత్తవారికి అవకాశాలు పెరుగుతున్నాయని అందరూ భావిస్తున్నారు. లోకేష్ తనదైన శైలిలో పార్టీపై ముద్ర వేసిన నేపథ్యంలో, ప్రభుత్వంలో కూడా మార్పులు జరిగితే తన దృక్పథాన్ని ప్రతిబింబించేలా నిర్ణయాలు తీసుకునే అవకాశముందని విశ్లేషిస్తున్నారు. అయితే



ఈ మంత్రి వర్గ విస్తరణ ఎంత పెద్ద స్థాయిలో జరుగుతుందన్నది మాత్రం ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. చిన్న మార్పులు మాత్రమే చేసి ముగిస్తారా, లేక పెద్ద ఎత్తున వ్యూహరచన చేస్తారా అన్నదానిపై ఆసక్తి నెలకొంది. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాల మాదిరిగా మొత్తం మంత్రివర్గాన్ని మార్చే అవకాశం తక్కువగా కనిపిస్తోంది. పరిమిత మార్పులతోనే ప్రభుత్వం ముందుకు సాగుతుందని భావిస్తున్నారు. మొత్తంగా చూస్తే, పార్టీ కమిటీల ప్రకటనతో టీడీపీ కొత్త దశలోకి అడుగుపెట్టినట్లు కనిపిస్తోంది. ఇప్పుడు అందరి దృష్టి మంత్రి వర్గ విస్తరణపై నిలిచింది. ఈ మార్పులు ఎలా ఉంటాయి, ఎప్పుడు జరుగుతాయి అన్నదే రాబోయే రోజుల్లో ఆసక్తికర అంశంగా మారనుంది.

# అమరనాథ్ రిజిస్ట్రేషన్ షురూ...

శ్రీనగర్, ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

దేశంలోని అత్యంత ముఖ్యమైన మతపరమైన యాత్రలలో ఒకటైన పవిత్ర అమర్‌నాథ్ యాత్ర 2026 కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏప్రిల్ 15న ప్రారంభమైంది. ఈ సంవత్సరం ఈ యాత్ర జూలై 3న ప్రారంభమై ఆగస్టు 28 వరకు 57 రోజుల పాటు కొనసాగుతుంది. యాత్ర విజయవంతంగా, సురక్షితంగా జరిగేలా చూసేందుకు, ఈసారి అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు పలు ముఖ్యమైన ఏర్పాట్లు, మార్గదర్శకాలను జారీ చేసింది. రిజిస్ట్రేషన్ జరిగిన మొదటి రోజే బ్యాంకుల వద్ద పొడవైన క్యూలు కనిపించాయి. ప్రతి సంవత్సరం లక్షలాదిభక్తులు శివ దర్శనం కోసం ఈ కఠినమైన పర్వత యాత్రను చేపడతారు. దీని ఫలితంగా, అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను తప్పనిసరి చేయడంతో పాటు, భద్రత, ఆరోగ్య చర్యలను మరింత కఠినతరం చేశారు. ఈసారి అమర్‌నాథ్ యాత్ర కోసం రెండు సాంప్రదాయ మార్గాలను ఏర్పాటు చేశారు.

మొదటి మార్గం

48 కిలోమీటర్ల పొడవైన నున్వాన్-పహల్గామ్ మార్గం, ఇది పహల్గామ్ గుండా వెళుతుంది . ఈ మార్గం పొడవైనప్పటికీ, ఎత్తు క్రమంగా పెరుగుతూ ఉంటుంది, కాబట్టి దీనిని సాంప్రదాయమైనదిగా, సాపేక్షంగా సురక్షితమైనదిగా పరిగణిస్తారు.

రెండవ మార్గం

దగ్గరి దారి అయినప్పటికీ కష్టతరమైన 14-కిలోమీటర్ల బాల్టాల్ మార్గం, ఇది బాల్టాల్ వద్ద ప్రారంభమవుతుంది. ఈ మార్గం తక్కువ ప్రయాణ సమయాన్ని అందిస్తుంది, కానీ ఇందులో నిటారుగా ఉండే ఎత్తులు , అధిక ప్రమాదం ఉంటాయి.

ఆన్‌లైన్ - ఆఫ్‌లైన్ ఎంపికలు రెండూ అందుబాటులో ఉన్నాయి

భక్తులు అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు అధికారిక వెబ్‌సైట్ , మొబైల్ యాప్ ద్వారా ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా 550కి పైగా బ్యాంకు శాఖల ద్వారా ఆఫ్‌లైన్ నమోదు సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఈ బ్యాంకులలో స్టేట్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, యెస్ బ్యాంక్ , జమ్మూ అండ్ కాశ్మీర్ బ్యాంక్ ఉన్నాయి. యాత్రలో పాల్గొనడానికి తప్పనిసరి ఆరోగ్య ధృవీకరణ పత్రం (సిహెచ్‌సి) అవసరం. ఈ ధృవీకరణ పత్రాన్ని అధీకృత వైద్యుడు ఏప్రిల్ 8, 2026న లేదా ఆ తర్వాత జారీ చేయాలి. ఈ కష్టతరమైన ఎత్తైన మార్గంలో ఉన్న ఆరోగ్య ప్రమాదాల దృష్ట్యా ఈ చర్య చాలా అవసరమని నిర్వాహకులు భావిస్తున్నారు. ఇది కాకుండా, ప్రయాణికుల స్థానాన్ని గుర్తించడం ద్వారా వారి భద్రతను నిర్ధారించేందుకు, ప్రతి ప్రయాణికుడికి ఖీఈఎఆ కార్డును కూడా తప్పనిసరి చేశారు.

నమోదు రుసుము: ఒక్కొక్కరికి ?150

వయోపరిమితి: 13 నుంచి 70 సంవత్సరాలు

6 వారాల కంటే ఎక్కువ గర్భవతిగా ఉన్న మహిళలు ప్రయాణించడానికి అనుమతి లేదు.

తప్పనిసరి పత్రాలు: అసలు ఫోటో గుర్తింపు కార్డు , వైద్య ధృవీకరణ పత్రం

యాత్ర తేదీకి ఏడు రోజుల ముందు వరకు మాత్రమే నమోదు చేసుకోవచ్చని నిర్వాహకులు స్పష్టం చేశారు. నమోదు చేసుకోని యాత్రికులను ప్రయాణానికి అనుమతించరు. యాత్ర సమయంలో భద్రతా సంస్థలు, జమ్మూ కాశ్మీర్ పోలీసులు, ఇతర బలగాలను మోహరిస్తారు. ఏవైనా అత్యవసర పరిస్థితులకు తక్షణమే స్పందించేందుకు పర్వత మార్గాల వెంబడి వైద్య బృందాలు, సహాయక బృందాలు, సహాయ కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తారు. 2026 అమర్‌నాథ్ యాత్రకు సన్నాహాలు ముమ్మరమయ్యాయి. యాత్రికులకు సౌకర్యాలు మెరుగుపరచడంపై యంత్రాంగం దృష్టి సారిస్తుండగా, భద్రత, ఆరోగ్య ప్రమాణాలను కఠినంగా అమలు చేస్తూ యాత్ర సురక్షితంగా, క్రమబద్ధంగా జరిగేలా చూసేందుకు కూడా కృషి చేస్తోంది. యాత్రికులు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని, అన్ని మార్గదర్శకాలను పాటించాలని సూచించారు.

# బీజేపీని ముంచేస్తున్న సొంత నేతలు

హైదరాబాద్, ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

తెలంగాణ రాజకీయాల్లో తిరుగులేని శక్తిగా ఎదగాలని కలలు కంటున్న భారతీయ జనతా పార్టీకి ఇప్పుడు బయటి ప్రత్యర్థుల కంటే లోపలి శత్రువులే ఎక్కువయ్యారు. కొత్త రక్తాన్ని ఎక్కించుకుని పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన సమయంలో.. కొందరు నేతలు చేరికలకు బ్రేక్ వేస్తున్నారు. కొత్త వాళ్లు వస్తే తమ ఉనికికి ఎక్కడ ముంపు ముంచుకొస్తుందోనని భయపడుతున్నారు. దీంతో నేతల మధ్య విభేదాలు తారస్థాయికి చేరాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్రరావు పగ్గాలు చేపట్టినప్పటి నుండి పార్టీని ఒకతాటిపైకి తెచ్చేందుకు గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. ఆయన నిరంతరం జిల్లాల్లో పర్యటిస్తూ, కార్యకర్తలను కలుస్తూ పార్టీలో జోష్ నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, క్షేత్రస్థాయిలో అధ్యక్షుడు పడుతున్న కష్టానికి ఇతర ముఖ్య నాయకుల నుండి ఆశించిన మద్దతు లభించడం లేదనే విమర్శలు బలంగా ఉన్నాయి. పార్టీని తమ సొంత సంస్థగా భావించి పని చేయాల్సిన అగ్ర నేతలు, కేవలం తమ వ్యక్తిగత అజెండాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, దీనివల్ల సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని పార్టీ అంతర్గత వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఏ పార్టీలోనైనా పాత వారు, కొత్తగా వచ్చిన వారి మధ్య చిన్నపాటి ఘర్షణలు సహజం. కానీ తెలంగాణ బీజేపీలో ఈ అంతరం అంతకంతకూ పెరుగుతోంది. ఇతర పార్టీల నుండి వచ్చిన సీనియర్ నేతలకు, పార్టీని నమ్ముకున్న పాత కాపులకు మధ్య సయోధ్య కుదరడం లేదు. బయటకు అందరూ నవ్వుతూ కనిపిస్తున్నా, లోపల మాత్రం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ, ఎదుటివారిని తక్కువ చేసే ప్రయత్నాలు చేస్తున్నారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కవరింగ్ రాజకీయాల వల్ల పార్టీ ఎదుగుదల కుంటుపడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితులు బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని భావించి, కాషాయ తీర్థం పుచ్చుకోవాలని భావిస్తున్న పెద్ద తలకాయలు ఇప్పుడు వెనకడుగు వేస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం పార్టీలో ఉన్న నేతలేనని తెలుస్తోంది. ఎవరైనా కొత్త నేతలు పార్టీలోకి వస్తామంటే, ప్రస్తుతం ఉన్న నాయకులు వారిని ప్రోత్సహించాల్సింది పోయి, “మాకే దిక్కు లేదు, మమ్మల్ని ఇక్కడ ఎవరూ గౌరవించడం లేదు, మీరు వచ్చి ఏం చేస్తారు?” అంటూ భయపెట్టి నిరుత్సాహపరుస్తున్నారట. ఈ పరిస్థితి వల్ల పార్టీలోకి రావాలనుకున్న వారు పెనం మీద నుంచి పొయ్యిలో పడటం ఎందుకని భావిస్తూ ఇతర ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు. బీజేపీలో నెలకొన్న ఈ వింత పరిస్థితికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఉదాహరణగా నిలుస్తున్నారు. ఆయన బీజేపీలో చేరడం ఖాయమని, కేవలం ముహూర్తం మాత్రమే బాకీ ఉందని పార్టీ నేతలే స్వయంగా ప్రచారం చేశారు. కానీ అనూహ్యంగా ఆయన కమలాన్ని కాదని గులాబీ గూటికి చేరుకున్నారు. ఆయన పార్టీ మారడానికి బీజేపీలోని అంతర్గత కుమ్ములాటలు, నాయకుల మధ్య ఉన్న విభేదాలే ప్రధాన కారణమని ఇప్పుడు పార్టీలో చర్చ మొదలైంది. ఒక సీనియర్ నేతను కూడా పార్టీలోకి ఆహ్వానించి, నిలబెట్టుకోలేని స్థితిలో తెలంగాణ బీజేపీ ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇతర రాష్ట్రాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని చేర్చుకుని, వారికి ఉన్నత పదవులు ఇచ్చి పార్టీని అధికారంలోకి తెస్తున్న హైకమాండ్ వ్యూహాలు తెలంగాణలో మాత్రం రివర్స్ అవుతున్నాయి. క్షేత్రస్థాయిలో క్యాడర్ సిద్ధంగా ఉన్నా, నాయకుల మధ్య ఐక్యత లేకపోవడం వల్ల పార్టీకి నష్టం జరుగుతోంది. ఇప్పటికైనా అగ్ర నాయకత్వం జోక్యం చేసుకుని ఈ అంతర్గత విబేధాలను పరిష్కరించకుంటే, అధికారంలోకి రావాలన్న కల కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# రేవంత్... నేషనల్ స్ట్రాటజిస్ట్..

హైదరాబాద్, ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

ఒకప్పుడు కాంగ్రెస్ అంటే ఢిల్లీ నుండి వచ్చే ఆదేశాల కోసం రాష్ట్ర నేతలు వేచి చూసే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చే సలహాలు, ఆయన రూపొందించే వ్యూహాలు ఇప్పుడు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కి దిక్సూచిగా మారుతున్నాయి.



కేవలం ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే వంటి అగ్రనేతలకు నమ్మకమైన ‘నేషనల్ స్ట్రాటజిస్ట్’గా రేవంత్ రెడ్డి ఎదిగిన తీరు ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. రాజకీయాల్లో ప్రత్యర్థి వేసే ఎత్తుగడలకు ప్రతిస్పందించడం ఒక ఎత్తు అయితే, ప్రత్యర్థిని తన దారిలోకి తెచ్చుకోవడం మరో ఎత్తు. రేవంత్ రెడ్డి సరిగ్గా ఇదే చేస్తున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో “బీజేపీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తుంది” అనే నినాదాన్ని ఆయన క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లారు. ఈ ఒక్క వ్యూహం దేశవ్యాప్తంగా బీజేపీని ఆత్మరక్షణలో పడేసింది. రాజ్యాంగ రక్షణ, సామాజిక న్యాయం వంటి అంశాలను కాంగ్రెస్ ప్రధాన ఎజెండాగా మార్చడంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, దూకుడుతో కూడిన ఎజెండాను సెట్ చేయడంలో ఆయన సఫలీకృతులయ్యారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రస్తుతం ఉత్తరాది ? దక్షిణాది రాష్ట్రాల మధ్య చిచ్చు పెడుతోంది. జనాభా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గుతాయన్న ఆందోళనలో రేవంత్ రెడ్డి ఒక ‘హైబ్రిడ్ మోడల్’ను తెరపైకి తెచ్చారు. ఉత్తరాది రాష్ట్రాలకు కోపం రాకుండా, అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు గండి పడకుండా ఆయన ప్రతిపాదించిన ఈ వినూత్న ఫార్ములా ఇప్పుడు కాంగ్రెస్ అధికారిక విధానంగా మారుతోంది. సంక్లిష్టమైన సమస్యలకు సరళమైన, ఆమోదయోగ్యమైన పరిష్కారాలు చూపడం ద్వారా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఒక ‘థింక్ ట్యాంక్’గా మారారు. రేవంత్ రెడ్డి కేవలం తెలంగాణకే పరిమితం కాకుండా ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో ‘స్టార్ క్యాంపెయినర్’గా దూసుకుపోతున్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక వంటి కీలక విషయాల్లో రేవంత్ చొరవ చూపడం ఆయన స్థాయికి నిదర్శనం. గతంలో అహ్మద్ పటేల్ వంటి నేతలు పోషించిన వ్యూహాత్మక పాత్రను రేవంత్ రెడ్డి భర్తీ చేస్తున్నారనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. దక్షిణ భారతదేశంలో బీజేపీని నిలువరించాలంటే రేవంత్ లాంటి దూకుడున్న నేత అవసరమని ఏఐసీసీ గట్టిగా నమ్ముతోంది. ప్రస్తుతం రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో ఒక స్వర్ణయుగం నడుస్తోంది. అటు రాష్ట్రంలో తిరుగులేని నాయకుడిగా పాలన సాగిస్తూనే, ఇటు కేంద్రంలో మోదీ సర్కార్‌ను సూటిగా ప్రశ్నించే గొంతుకగా మారారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన కేవలం ఒక ముఖ్యమంత్రి మాత్రమే కాదు, రాబోయే రోజుల్లో జాతీయ రాజకీయాల్లో భారీ మార్పులకు శ్రీకారం చుట్టే ఒక బలమైన ‘పొలిటికల్ అస్సెట్’. రేవంత్ రెడ్డి రూపొందిస్తున్న ఈ ‘తెలంగాణ మోడల్’ వ్యూహాలు రేపు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పూర్వవైభవానికి పునాది వేస్తాయనడంలో సందేహం లేదు.

# బ్రాహ్మణుల్లోనే కులాంతర వివాహాలు

హైదరాబాద్,ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ఇంటింటి సర్వే(సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే-2024)లో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. కులాంతర వివాహాలు ఎక్కువగా చేసిన కుటుంబాలలో బ్రాహ్మణులు అత్యధికంగా ఉన్నారని తేలింది. ఆ తర్వాత బీసీ/ఎస్సీ క్రైస్తవులు, రాజులు ఉన్నారు. కాపులు, బ్రాహ్మణులతోపాటు బీసీ-ఏలు కూడా కులాంతర వివాహాలలో ఎక్కువ వాటాతో ఉన్నారు. ఏదేమైనప్పటికీ.. వెలమ, రెడ్డి వంటి అగ్రవర్ణాలు కులాంతర వివాహాల రేటును చాలా తక్కువగా కలిగి ఉన్నాయి. ఇది రాష్ట్ర సగటు కంటే చాలా తక్కువగా ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ (ఐఈడబ్ల్యూజీ) తెలిపింది. కులాంతర వివాహాలు సామాజిక అడ్డంకులను బలహీనపరుస్తాయి. పెరుగుతున్న సామాజిక చలనశీలతను సూచిస్తాయి, ముఖ్యంగా వ్యక్తిగత ఏజెన్సీ పరంగా, మహిళలు తమ భాగస్వాములను ఎన్నుకోవడంలో ఎక్కువ స్వేచ్ఛను ఉపయోగిస్తున్నారు. కులాంతర వివాహాలతో బ్రాహ్మణులు అత్యధికంగా (12 శాతం), బీసీ-సీ, ఎస్సీ క్రైస్తవులు (9.9 శాతం), రాజులు (8.7 శాతం) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అగ్రవర్ణాల్లో వధువుల కొరతతోనే కులాంతర వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిసింది. కులాంతర వివాహాల ప్రాబల్యం సమాజం గురించి కూడా చర్చకు దారితీస్తోంది. అధిక పట్టణీకరణ, విద్య కూడా కులాంతర వివాహాలు చేసుకోవడానికి ఓ కారణంగా ఉన్నాయి. కులాంతర వివాహాలకు ఒక ముఖ్యమైన అంశం పట్టణ నివాసం కావచ్చు అని నిపుణులు చెబుతున్నారు. 90 శాతం మంది బ్రాహ్మణులు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని వెల్లడైంది. దీంతో వివాహంలో కుల అడ్డంకులను పెద్దగా పట్టించుకోవడం లేదు. మరోవైపు ఎస్టీ కోలాం(2.6 శాతం), బీసీ-డీ మాలి (2.6 శాతం), ఎస్టీ గోండులు (2.8 శాతం) వంటి కులాలు కులాంతర వివాహాలలో అతి తక్కువ వాటా కలిగి ఉన్నాయి. అయితే దీనికి కూడా పలు కారణాలు ఉన్నాయి. అందుకే కులాంతర వివాహాలకు సంబంధించి వీరు ప్రభావితం అవుతున్నారు. భౌగోళికంగా ఒంటరితనం, పట్టణాలకు దూరంగా ఉండటం, సాంప్రదాయ నిబంధనలకు కట్టుబడి ఉండటం దీనికి కారణమని తెలిపింది. రెడ్డిలు, వెలమాలతో సహా భూ యాజమాన్యంలోని ఫార్వర్డ్ కులాల మధ్య కులాంతర వివాహాల తక్కువగానే జరుగుతున్నాయి. ఆర్థిక పురోగతి, పట్టణీకరణ కొంతమందికి వివాహంలో కుల అడ్డంకులను తొలగిస్తున్నాయి. అయితే కొన్ని కులాల్లో లోతుగా పాతుకుపోయిన ఆలోచనలు, ఇతర కారణాలతో కులాంతర వివాహాలు చేసుకోవడం లేదు. 2024-25లో తెలంగాణ సామాజిక-ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల (ఎస్ఈఈపీసీ) సర్వే-2024 నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 15న ఈ నివేదికలను పబ్లిక్ డొమైన్‌లో విడుదల చేసింది

## అత్తాపూర్ లో భారీ కూల్చివేతలు

హైదరాబాద్ ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

అత్తాపూర్ నుండి శివరాం పల్లి వరకు అక్రమంగా నిర్మించిన ఫుట్పాత్ ఆక్రమణలపై జీహెచ్ఎంసి అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ప్రజల నుండి స్పందన రాకపోవడంతో ఈరోజు టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తుతో కూల్చివేతలు నిర్వహించారు. ఫుట్పాత్లను ఆక్రమించడం వల్ల ప్రజలకు, ముఖ్యంగా పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అధికారులు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇకపై ఎవరైనా మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి ఫుట్పాత్లపై ఆక్రమణలు చేస్తే, వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, నిర్మాణాలను కూడా కూల్చివేస్తామని అధికారులు హెచ్చరించారు.

## మహిళలను వంచించిన బీజేపీ

హైదరాబాద్ ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

డీలిమిటేషన్ బిల్లుతో మహిళా బిల్లును కలపడంతోనే లోక్ సభలో వీగిపోయింది. బీజేపీ మహిళలను వంచించిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. 2027 సెన్సెస్ లో ఓబీసీలను లెక్కించి ఆ లెక్కల ఆధారంగా మహిళా రిజర్వేషన్లు కల్పించాలి. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల బిల్లుపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని మరోసారి నిరూపితం అయ్యింది. ప్రతిపక్షాలు అడ్డుకుంటాయనే స్పష్టమైన అవగాహన ఉన్నప్పటికీ బీజేపీ కుట్ర పూరితంగా రెండు బిల్లులను కలిపి పార్లమెంట్ ముందుకు తీసుకువచ్చింది. మహిళా కోటా బిల్లుతో డెలిమిటేషన్ బిల్లును ముడి పెట్టడంతో ప్రతిపక్షాలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి లోక్ సభలో బిల్లు వీగిపోయేలా చేశాయని అన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ ఈ ప్రయత్నం చేసింది.. కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభం అప్పుడే మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టీ పాస్ చేసి దానిని సెన్సెస్ కు లింక్ చేశారు. ఇప్పుడు 2011 సెన్సెస్ అధారంగా మహిళా రిజర్వేషన్ల బిల్లు ప్రవేశ పెడుతున్నట్టు చెప్పి మరోసారి వంచించింది. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఆడబిడ్డలు బీజేపీ మోసాన్ని గుర్తించండని ఆమె అన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 27 కేసులు నమోదు

తిరుపతి : ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

తిరుపతి పట్టణంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశంతో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.- ఈ తనిఖీలలో భాగంగా త్రాగి వాహనం నడుపుతున్న వాహనదారులపై మొత్తం 27 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడమేకాక, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన 18 మందిపై కూడా కేసులు నమోదు చేయయడం జరిగింది.- వాహన తనిఖీలలో పట్టుబడిన 27 మంది నిందితులను 1వ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ధనలక్ష్మి ముందు హాజరు పరచగా, ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.2,70,000 జరిమానా విధించబడింది. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలిగించిన 18 మందికి ఒక్కొక్కరికి రూ.500 చొప్పున జరిమానా విధించబడింది.- రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, ప్రజల ప్రాణాలను రక్షించేందుకు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని తిరుపతి జిల్లా పోలీసులు హెచ్చరించచారు.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్- నిలిచిపోయిన రిటర్న్స్.. రీసేల్ మార్కెట్ వెలవెల!

హైదరాబాద్, ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

హైదరాబాద్ నగరం నలుమూలలా ఇప్పుడు ఆకాశహర్మ్యాలే కనిపిస్తున్నాయి. అపరిమితమైన ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ సౌలభ్యంతో బిల్డర్లు 40-50 అంతస్తుల మేర భవనాలను నిర్మిస్తున్నారు. అయితే, పైకి చూడముచ్చటగా కనిపిస్తున్న ఈ భవనాల వెనుక ధరలు, అయోమయం మౌలిక వసతులు దాగున్నాయనే చర్చ మొదలైంది. హైదరాబాద్‌లో రూ. 2 కోట్ల పైబడిన ఫ్లాట్ల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్ ఈ ధరలకు కేంద్రబిందువుగా మారింది. అయితే కొత్త లాంచ్‌లలో ఉన్న జోరు రీసేల్ మార్కెట్‌లో లేకపోవడం, మౌలిక సదుపాయాల కొరత వంటివి ఇన్వెస్టర్లను, గృహ కొనుగోలుదారులను కలవరపెడుతున్నాయి. 2026 మొదటి త్రైమాసికంలో కొత్త ప్రాజెక్టుల లాంచ్‌లు ఏకంగా 46శాతం పడిపోవడం మార్కెట్ మందగమనానికి సంకేతంగా కనిపిస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా, ముఖ్యంగా రెడిట్ వంటి ప్లాట్‌ఫార్మ్స్‌లో నెటిజన్లు లేవనెత్తుతున్న ప్రశ్నలు ఇన్వెస్టర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. "హైటెక్ సిటీ, గచ్చిబౌలి ప్రాంతాల్లో చదరపు అడుగుకు రూ. 8,000 నుంచి రూ. 12,000 వసూలు చేస్తున్నారు. కానీ, వర్షం వస్తే ఆ రోడ్లపై నడవగలమా? డ్రైనేజీ వ్యవస్థ ఉందా? కనీసం తాగునీటి సరఫరా ఉందా?'' అని కొనుగోలుదారులు నిలదీస్తున్నారు. పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో సుమారు 20,000కు పైగా లగ్జరీ యూనిట్లు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి. ఈ భారీ భవనాల్లో వేల సంఖ్యలో కుటుంబాలు చేరితే, ఇప్పటికే ఊపిరాడని ట్రాఫిక్‌తో సతమతమవుతున్న ఆ ప్రాంత మౌలిక వసతులు ఆ భారాన్ని మోయగలవా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. సరైన రోడ్లు, డ్రైనేజీ లేని చోట రూ. 2 కోట్లు పోసి ఫ్లాట్ కొనడం 'లగ్జరీ' అనిపించుకుంటుందా లేక 'నరకం' అవుతుందా అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఎప్పుడైనా రీసేల్ మార్కెట్ బలంగా ఉంటేనే ఆ రంగం ఆరోగ్యంగా ఉన్నట్టు లెక్క అని నిపుణులు చెబుతుంటారు. కానీ హైదరాబాద్‌లో పరిస్థితి భిన్నంగా ఉంది.: మూడేళ్ల క్రితం ఒక కోటి రూపాయలు పెట్టి కొన్న ఫ్లాట్, ఈరోజు అమ్మాలంటే కొనేవారే లేరు! ఒకవేళ ఉన్నా, కొన్న ధరకే అడగడం లేదా అంతకంటే తక్కువకు బేరం చేయడం ఇన్వెస్టర్లను ఆందోళనకు గురిచేస్తోంది.

బ్యాంకు వడ్డీలు కలుపుకుంటే, మూడేళ్ల తర్వాత ఆ ఆస్తి విలువ పెరగకపోగా, ఇన్వెస్టర్లు నికరంగా నష్టపోతున్నారు. "మా స్నేహితుడు పెట్టుబడి కోసం లగ్జరీ అపార్ట్‌మెంట్ కొన్నాడు, ఇప్పుడు బయటపడలేకపోతున్నాడు,'' అని ఒక బాధితుడు పేర్కొన్నాడు. నివాస యోగ్యం కాని ప్రాంతాలు: భారీ నిర్మాణాల వల్ల వచ్చే దుమ్ము, తక్కువ జనాభా వంటి కారణాలతో కొత్త కమ్యూనిటీలు కేవలం పేరుకే 'హైటెక్'గా మిగిలిపోతున్నాయని, పాత నగరంలో ఉన్న సౌకర్యం, అనుబంధం ఇక్కడ లేవని కొందరు అభిప్రాయపడుతున్నారు.

హైదరాబాద్? రియల్? ఎస్టేట్- అసలు ఈ డిమాండ్‌ను నడిపిస్తోంది ఎవరు?

ధరలు ఇంతలా ఉన్నా, కొత్త లాంచ్‌లలో బుకింగ్స్ జరుగుతున్నాయని బిల్డర్లు చెబుతున్నారు. దీని వెనుక ప్రధానంగా మూడు శక్తులు ఉన్నాయి: ఐటీ రంగంలోని సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, భారీగా ఈ-సాప్స్ పొందిన టెక్కీలు ఆఫీసులకు దగ్గరగా ఉండాలనే ఉద్దేశంతో ఈ భారీ ధరలకు వెనకాడటం లేదు.: డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడం ప్రవాస భారతీయులకు కలిసి వస్తోంది. వారు హైదరాబాద్‌ను ఒక సురక్షితమైన ఇన్వెస్ట్‌మెంట్ జోన్‌గా చూస్తున్నారు.: తెలంగాణలో భూముల ధరలు పెరగడంతో, తమ ఊర్లలో భూములు అమ్మిన వారు ఆ డబ్బును నగరంలోని లగ్జరీ ఫ్లాట్లపై పెడుతున్నారు.: బిల్డర్లు ఎక్కువ అంతస్తులు కట్టే అవకాశం ఉండటంతో క్లబ్‌హౌస్‌లు, గ్రీన్ స్పేస్‌లు వంటి సౌకర్యాలతో ప్రాజెక్టులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు.

2026 మొదటి త్రైమాసికం: ఒక హెచ్చరిక!

నోబ్రోకర్ నివేదిక ప్రకారం, 2026 క్యూ1లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ భారీ కరెక్షన్‌ను చూసింది. నివాస గృహాల లాంచ్‌లు ఏకంగా 46% పడిపోయాయి. గతంలో నెలకు వేల సంఖ్యలో కొత్త యూనిట్లు మార్కెట్?లోకి వచ్చేవి, కానీ మార్చి నెలలో కొత్త సరఫరా దాదాపు శూన్యం. హైదరాబాద్‌లో 80శాతం కంటే ఎక్కువ ఫ్లాట్లు 3బీహెచ్?కే లేదా అంతకంటే పెద్దవి మాత్రమే ఉంటున్నాయి. సగటు ఫ్లాట్ సైజు 2,050 చదరపు అడుగులుగా ఉంది. సామాన్య మధ్యతరగతి వ్యక్తికి అవసరమైన 2బీహెచ్?కే లేదా చిన్న ఫ్లాట్లు మార్కెట్ నుంచి మాయమైపోతున్నాయి. దీనివల్ల దాదాపు 84% మంది కొనుగోలుదారులు "అఫర్డబిలిటీ స్ట్రెస్" (ధర భరించలేకపోవడం) ఎదుర్కొంటున్నారు.

హైదరాబాద్? రియల్? ఎస్టేట్- భవిష్యత్తు ఏంటి?

అపరిమిత ఎఫ్?ఎస్?ఐ అనేది ఒక వరంలా కనిపించినా, అది నిర్మాణ వ్యయాన్ని కూడా విపరీతంగా పెంచేస్తోంది. ఆకాశహర్మ్యాలు కట్టాలంటే కావాల్సిన ఇంజనీరింగ్ టెక్నాలజీ, సేఫ్టీ సిస్టమ్స్ వల్ల బిల్డర్లపై భారం పడుతోంది. అది తిరిగి కస్టమర్ల మీదనే పడుతోంది. మౌలిక వసతులు మెరుగుపడకుండా కేవలం భవనాలు మాత్రమే పెరిగితే, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బబుల్ పేలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# మార్కెట్ లో మ్యాంగో హవా



రంగారెడ్డి, ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

పండ్లకు రారాజు అయినా మామిడి సీజన్ వచ్చింది. మార్కెట్ లో మ్యాంగో హవా మొదలైంది. హైదరాబాద్ శివారు ప్రాంతమైన బాటసింగారంలోని గడ్డి అన్నారం పండ్ల మార్కెట్కు మామిడి కాయల రాక క్రమంగా పెరుగుతూ ఉంది రాష్ట్రంలో అతిపెద్ద పండ్ల మార్కెట్ కావడంతో రైతులు, వర్తకులు, చిరు వ్యాపారులు, వినియోగదారులతో సందడి వాతావరణం నెలకొంది. ఈ ఏడాది ధరలు కొంత ఆశాజనకంగా ఉండటంతో క్రయ, విక్రయాలు ఊపందుకుంటున్నాయి. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మార్కెట్ లో మామిడి క్రయ విక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. బాటసింగారం మార్కెట్ లో మామిడి కుప్పలతో నిండిపోయాయి. ఆంధ్రప్రదేశ్ కర్ణాటక, తెలంగాణలోని అల్లాపూర్, గద్వాల్, రంగారెడ్డి నల్గొండ, వరంగల్, సూర్యాపేట్, మహబూబ్నగర్, తిమ్మాజీపేట్, కరీంనగర్, వికారాబాద్, అనంతపూర్, పరిగి, వనపర్తి, యాదగిరిగుట్ట, అంకిరావుపల్లి, చారకొండ తదితర ప్రాంతాల నుంచి మామిడి లోడ్లతో లారీలు, గూడ్స్ వాహనాలు, ఆటో ట్రాలీలు పండ్ల మార్కెట్ కు తరలివస్తున్నాయి. ఇప్పటివరకు సుమారు 2,48, 219 క్వింటాళ్లు దిగుమతులు ఎగుమతులు జరిగాయి. నాణ్యతనుబట్టి టన్నుకు సగటున రూ.30 వేల నుంచి రూ.40 వేల ధర పలు కుతోంది. మంచి రకాలకు క్వింటా 1 లక్ష పలుకుతుంది. మార్కెట్ కు వచ్చిన మామిడిని రాజస్థాన్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ, హర్యానా తదితర రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తున్నారు. బాటసింగారంలోని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కు ప్రస్తుతం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బెనిషాన్, తోతా పూరి, హిమాయత్, నాతి, పెద్ద రసాలు, చిన్న రసాలు, సుందరి, మల్లిక, కేసరి, దాసేరి, అప్పుసా తదితర రకాల మామిడి పండ్లు దిగుమతి అవుతున్నట్లు అధికారులు తెలిపారు. వీటిల్లో అత్య ధిక ధర హిమాయత్ రకం కిలో రూ.200 ధర పలుకుతుండగా, అత్యల్పంగా నాటి రకం కిలో రూ.8-14 ధర పలుకుతోంది. వీటిలో చెట్టుపైనే కవర్ కట్టిన పండ్లకు అధిక డిమాండ్ ఉండడంతో పాటు ధర కూడా టన్నుకు రూ. లక్ష వరకు పలుకు తోందని అధికారులు పేర్కొంటున్నారు. మార్కెట్ లో క్రయవిక్రయాలు సజావుగా సాగే విధంగా, ఎలాంటి ఇబ్బందులకు లేకుండా ఏర్పాట్లు చేశాం. మార్కెట్ ప్రాంగణంలో మామిడి పండ్లతో వచ్చే వాహనాలు సాఫీగా రాక పోకలు సాగించేలా అంతర్గత రోడ్లు నిర్మించాం. మార్కెట్ లో రైతులు, వ్యాపారులు దాహం తీర్చుకునేందుకు చల్లటి తాగునీటి యంత్రాలు ఏర్పాట్లు చేశాం. మామిడిని ప్యాకింగ్ చేసే క్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు అనుమతులు ఇచ్చిన ప్రకారమే ఇథలిన్ ప్యాకెట్లను మోతాదులో వాడే విధంగా వ్యాపారులకు సూచనలు చేశాం. నిబంధనలను అతిక్రమిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటున్నారు అధికారులు

# అడగంటుతున్న భూ గర్భజలాలు

కరీంనగర్, ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )



వేసవిలో ఎండల తీవ్రత అంతకంతకు పెరుగుతుండగా, కరీంనగర్ జిల్లాలోని నీటివనరులన్నీ నిండుకున్నాయి. వాగులు, వంకలు, చెరువులు, కుంటలు అడుగంటి ఒండ్రు మట్టి తేలితున్నాయి. జిల్లా పరిధిలోని చిన్న, మధ్య తరహా, భారీ ప్రాజెక్టుల్లో కూడా నీటి నిల్వలు అదిగంటుతున్నాయి. ఉక్కపోత, భరించలేని వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు కూడా నీటిని అదే స్థాయిలో వినియోగిస్తున్నారు. ఈ ప్రభావం భూగర్భ జలాలపై పడుతోంది. చివరి దశలో ఉన్న పంటలను కాపాడుకునేందుకు అన్నదాతలు అరిగోస పడుతున్నారు. తమ స్థిరాస్తులు, ఆభరణాలు తనాఖా పెడుతూ, అట్టడుగుకు చేరిన నీటిని పైకి తెచ్చేందుకు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. నీటిమట్టంపై జిల్లా భూగర్భ జలవనరుల శాఖ విడుదల చేసిన నివేదిక ప్రకారం ఈ ఏడాది మార్చిలో 8.10 మీటర్లు, ఏప్రిల్ లో 9.02 మీటర్ల సగటు నీటిమట్టం నమోదైంది. గత ఏడాది వేసవిలో కూడా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. జూలై, ఆగస్టు నెలల్లో కురిసిన భారీ వర్షాలతో భూగర్భ జలమట్టంలో మార్పు వచ్చి, కొంతమేర ఉపశమనం కలిగింది. అనంతరం అసలు రెయినీ సీజన్లోనే వర్షా లు ముఖం చాటేయగా, ఎప్పటికప్పుడు భూగర్భజలాలు పాతాళానికి పడిపోతున్నా యి. అడపాదడపా వర్షాలు కురిసినా వాటి తో భూగర్భజలాలు పెరగలేదని భూగర్భ జల వనరుల శాఖ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలో వేసవి తీవ్రతతో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వరి పంట కు సరిపడా నీరు అందకపోవడంతో పం టలు ఎండిపోతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ బావుల్లో పేరుకుపోయిన మట్టిని క్రేన్ల సహాయంతో తొలగిస్తున్నారు. నీటి నిల్వలు పెరగాలని ఆశిస్తూ పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టి బావులను శుభ్రం చేస్తున్నారు. అంతేకాకుండా, మరింత నీరు అం దుబాటులోకి రావాలనే ఉద్దేశంతో బావుల వక్కనే సైడ్ బోర్లు కూడా వేయిస్తున్నారు. కరీంనగర్ ఎల్ఎండీ సామర్థ్యం 24.034 టి ఎంబసీ లు కాగా జలాశయంలో నీటి నిల్వలు 6.9 టీఎంసీలకు పడిపోవడంతో నగరంలో నీటి కష్టాలు మొదలయ్యాయి. గతంలో ప్రతిరోజూ 55 ఎంఎల్డీల నీటిని సరఫరా చేసిన నగరపాలక సంస్థ, రెండు రోజులకు ఒకసారి సరఫరా చేసేందుకు సిద్ధం అవుతుంది ఎంఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, వృథా చేయవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. మిడ్ మానేరు నుంచి ప్రస్తుతం 500 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు.

# గ్యాస్ ఏజెన్సీల దందా...

వరంగల్,ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి )

హనుమకొండ జిల్లాలో గ్యాస్ పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు సామాన్య ప్రజలకు, చిరు వ్యాపారులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్లైన్ బుకింగ్ పేరుతో జాప్యం చేస్తూ.. మరోవైపు అధిక ధరలకు బ్లాక్లో సిలిండర్లను విక్రయిస్తూ ఏజెన్సీలు కాసుల వేటలో పడ్డాయనే విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఫలితంగా, దోపిడీ పర్వం యథేచ్ఛగా సాగుతోందనే విమర్శలు వస్తున్నాయిగ్యాస్ కొరత కారణంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొంతకాలం గడువు విధిస్తూ ఆన్లైన్ బుకింగ్ విధానం వినియోగదారులకు సౌకర్యంగా ఉండాల్సింది పోయి, ఇబ్బందుల పాలయ్యేలా చేస్తోందని వినియోగదారులు చెబుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఒక సిలిండర్ బుక్ చేస్తే అది ఇంటికి చేరడానికి 20 రోజులకు పైగా సమయం పడుతోందని, దీనివల్ల సామాన్యులు కట్టెల పొయ్యి వైపు చూడాల్సిన పరిస్థితి తలెత్తుతుందని చెబుతున్నారు. వెంటనే ఈ ఆన్లైన్ విధానాన్ని పక్కన పెట్టి, పాత పద్ధతిలోనే ఇంటింటికీ సక్రమంగా పంపిణీ చేయాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొన్ని ఏజెన్సీలు, డెలివరీ బాయ్ లు అనుసరిస్తున్న కొత్త తరహా మోసం వినియోగదారులను విస్మయానికి గురిచేస్తోంది. గ్యాస్ పంపిణీ చేయకముందే వినియోగదారుల వద్ద నుంచి రకరకాల సాకులతో ఓటిపి లను సేకరిస్తున్నారు. సాఫ్ట్వేర్లో డెలివరీ అయినట్లు చూపిస్తూ.. ఆ సిలిండర్లను బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వంట గ్యాస్ ధర అధికారికంగా రవాణా చార్జీలతో కలిపి 1000 ఉండగా, బ్లాక్లో రూ. 2 వేలకు విక్రయిస్తున్నారని, ఇక ఇదే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర 1850 ఉండగా, ఏకంగా 3వేలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్యాస్ ధరల సెగ హోటల్ యజమానులకు, బజ్జీల బండి వ్యాపారులకు గట్టిగా తగులుతోంది. కమర్షియల్ గ్యాస్ ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరడంతో వ్యాపారాలు సాగించడం భారంగా మారింది. పోనీ కట్టెల పొయ్యి మీద వంట చేద్దామన్నా.. కట్టెల ధరలు కూడా వేలల్లో ఉండటంతో 'ముందు నుయ్యి.. వెనుక గొయ్యి' చందంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇంత బహిరంగంగా అక్రమాలు జరుగుతున్నా, పౌరసరఫరాల శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్న గ్యాస్ ఏజెన్సీల గోదాములపై దాడులు నిర్వహించి, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గృహ, వాణిజ్య వినియోగదారులు కోరుతున్నారు

.గ్యాస్ పంపిణీలో జరుగుతున్న అక్రమాలపై సివిల్ సప్లై డిటి సదానందం స్పందిస్తూ.. వినియోగదారుల వద్ద నుంచి ముందస్తుగా ఓటిపిలు సేకరించడం, సిలిండర్లను బ్లాక్ మార్కెట్కు తరలించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా గ్యాస్ ఏజెన్స

# వనదేవతల ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేయాలి : మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (భారత శక్తి) : మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల పునర్నిర్మాణ అభివృద్ధి పనులను వేగం పెంచి, పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.




ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, అశ్వాపురం శాసనసభ్యులు జారే ఆదినారాయణలతో కలిసి దర్శించుకున్నారు.

మంత్రులు, ఎమ్మెల్యేలు మేడారం చేరుకొని, సమ్మక్క-సారలమ్మ వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.

అనంతరం మేడారం హరిత హోటల్‌లో మంత్రులుపొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ముందుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. చివరి దశలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని గూర్చి మంత్రులకు, ఎమ్మెల్యేలకు కూలంకషంగా వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో, గుత్తేదారులతో చివరి దశ అభివృద్ధి పనులపై పలు అంశాలను చర్చించి పలు సూచనలు చేశారు. మంత్రి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆలయ ప్రాంగణంలో మాస్టర్ ప్లాన్ ప్రకారం మంజూరైన అన్ని ప్రధాన ఆర్చీల పనులను వేగంగా పూర్తి చేయాలని, సారలమ్మ పూజారుల కోరిక మేరకు క్యూలైన్ పక్కనే ప్రత్యేకంగా సారలమ్మ ప్రధాన

ఆర్చీ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలని పేర్కొన్నారు.

గుడికి సంబంధించిన రాతి నిర్మాణాలలో ఎక్కడా చిన్న ఖాళీలు కూడా లేకుండా అత్యంత పటిష్టంగా ఉండేలా చూడాలని, గద్దెల ప్రాంగణంలో ఎత్తు పల్లాలు లేకుండా ఫ్లోరింగ్ సరిచేయాలని, గద్దెల రైలింగ్, ఆలయ డ్రైనేజీలలో ఎక్కడ చుక్క నీరు నిలవకుండా చూడాలని, ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రధాన రహదారి డ్రైనేజీకి లింక్ చేసే పనులను వెంటనే ప్రారంభించాలన్నారు.

ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రధాన రహదారికి ఇరువైపులా శుభ్రం చేస్తూ మొక్కలను నాటాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

వనదేవతల ప్రాంగణంలో భక్తులకు మెరుగైన సేవలందించేందుకు, నిర్వహణ కోసం మొత్తం అవసరమైన సిబ్బంది ప్రతిపాదనలను సిద్ధం చేయాలని తెలిపారు.

వంటి వాటి ఊసేఅభివృద్ధి పనులలో ఫేజ్-2లో భాగంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి మల్లూరు దేవాలయాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.

: మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులలో అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేసి, వచ్చే భక్తులకు అన్ని సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు లోటుపాట్లు కలగకుండా ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించే విధంగా ఆలయ ప్రాంగణం ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి...... మీడియాతో మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణంలో మిగిలిన చివరి దశ పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు. స్థానిక పూజారి కుటుంబానికి చెందిన బాలుడికి దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదం చాలా బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. ఈ సంఘటనపై వెంటనే స్థానిక మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని బాలుడికి మెరుగైన వైద్యం అందించడం జరిగిందని, దానికి సంబంధించిన ప్రతి రూపాయి ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరించిందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో బాలుడికి, ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని, కాలుకు సంబంధించి మెరుగైన టెక్నాలజీ ద్వారా కృత్రిమ కాలును ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారని తెలిపారు. అనంతరం మండలం లోని నార్లపూర్ గ్రామంలో ఆవుల లక్ష్మి - రాజు దంపతులకు చెందిన ఇందిరమ్మ గృహం ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఏఎస్పీ మనన్ భట్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఏ పి ఓ వసంతరావు, ఆర్డీఓ వెంకటేష్, మేడారం సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలపై పోరాడుదాం.!

## రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయండి.

## -సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

మణుగూరు, ఏప్రిల్ 19 (భారతశక్తి): రైతాంగ సమస్యలపై పోరాటాలు చేస్తామని, వ్యవసాయ రంగాన్ని రక్షించడానికి సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక శ్రామిక భవనంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 3వ రాష్ట్ర మహాసభలు ఈనెల 23 24 25 తేదీలలో కొత్తగూడెం పట్టణం లో జరుగుతున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం మొదటిసారి జిల్లాలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలను ఆదరించాలని జిల్లా రైతులను కోరారు. ఈ నెల 23న కొత్తగూడెం క్లబ్ లో ఉదయం 10 గంటలకు 4000 మందితో ప్రారంభ సభ ఉంటుందన్నారు. సభాధ్యక్షులు కామ్రేడ్ పోతినేని సుదర్శన్ రావు, ఏఐకేఎస్ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ అశోక్ ధావలే, కామ్రేడ్ విజ్జు కృష్ణన్ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే మహాసభలలో రాష్ట్ర వ్యాప్తంగా 800 మంది రైతు ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రైతుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదన్నారు. ఓవైపు ప్రకృతి వైపరీత్యాలు మరోవైపు పాలకుల నిర్లక్ష్యం కలిసి రైతులను అప్పులు ఊబిలోకి నేడుతున్న తీరును వివరించారు. అన్నదాతకు న్యాయం జరగాలంటే పండించిన ప్రతి గింజకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలన్న అవసరాన్ని





మహాసభలలో చర్చిస్తారని తెలిపారు. రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ అమలు కాకపోవడంతో బ్యాంకుల వేధింపులు పెరిగిపోతున్నాయని చెప్పారు. పోడు సాగుదారులకు హక్కు పత్రాలు పంపిణీలో జరుగుతున్న జాప్యంతో అటవీ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. అసలైన సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలని డిమాండ్ చేశారు. మూడేళ్లలో జిల్లాలు, మండలాల వారిగా జరిగిన ఉద్యమాలపై ఈ మహాసభలో చర్చిస్తారని తెలిపారు. వ్యవసాయ రంగంలో కార్పొరేట్ శక్తులకు చొరబాటుపై చర్చాగోష్టులు జరుగుతాయన్నారు. రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయడం కొరకు ఆర్థిక, హార్దిక సహాయం అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు, సీనియర్ నాయకులు కొడిశాల రాములు, మండల కార్య దర్శి వర్గ సభ్యులు దామల్ల లెనిన్ బాబు, పిట్టల నాగమణి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సంకినేని వెంకటరావు, బొల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల విధులకు నిర్మల్ నుంచి 28 మంది హోం గార్డులు

-విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసి, వారి ఆరోగ్య భద్రతా దృష్ట్యా మెడికల్ కిట్లను పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,ఏప్రిల్ 19(భారత శక్తి): తమిళనాడు రాష్ట్రంలో ఈ నెల 23వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల విధుల నిమిత్తం నిర్మల్ జిల్లా నుండి 28 మంది హోం గార్డులు వెళ్తున్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ హోం గార్డు సిబ్బందికి విధుల్లో జాగ్రత్తలు, క్రమశిక్షణ, సమయపాలనపై ముఖ్యమైన సూచనలు చేశారు.

ఎన్నికల సమయంలో నిబద్ధతతో, అప్రమత్తంగా పనిచేసి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. అలాగే, ప్రయాణం, విధుల సమయంలో ఆరోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమని తెలియజేస్తూ, ప్రతి హోం గార్డుకు అవసరమైన మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లలో ప్రాథమిక ఔషధాలు,అత్యవసర వైద్య సామగ్రి ఉండేలా ఏర్పాటు చేశారు. జిల్లా



ఎస్పీ హోం గార్డులకు ఉత్తమ సేవలు అందించి, జిల్లా ప్రతిష్టను నిలబెట్టాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేష్,ఆర్.ఐ లు రామ్ నిరంజన్ రావ్, శేఖర్, రామకృష్ణ, ఆర్.ఎస్.ఐ లు, హోం గార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# సదాశివపేట మున్సిపల్ కోఆప్షన్ అభ్యర్థుల ఎంపిక - కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 19:

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టీజీఐసీ చైర్ పర్సన్ నిర్మల సంయుక్తంగా చేశారు. అభ్యర్థుల జాబితాలు ఈ సందర్భంగా జగ్గారెడ్డి ప్రకటించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ, మహమ్మద్ రహమత్, సుల్తానా, ఎగమామిడి అనంతమ్మ లను ఎంపిక చేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున కో ఆప్షన్ సభ్యులుగా పార్టీ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ పూర్తి చేశారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తే సహించేది లేదు: మంత్రి అడ్లూరి

జగిత్యాల, ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి):

బీఆర్ఎస్ పార్టీ జగిత్యాలలో నిర్వహిస్తున్న సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు జగిత్యాల వచ్చిన మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంఘటన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి అడ్లూరి మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అడ్డగోలుగా, అక్రమంగా, అవినీతి ద్వారా డబ్బులు సంపాదించి జగిత్యాల జైత్రయాత్ర పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. 2018లో కొండగట్టు ఘాట్ రోడ్ లో జరిగిన ప్రమాదంలో 60 మంది మరణిస్తే ముఖ్యమంత్రి హోదాలో ఉన్న కేసీఆర్ బాధితులను పరామర్శించలేదని మంత్రి అడ్లూరి విమర్శించారు. 2023 ఎన్నికల్లో ఓటమి తర్వాత కేటీఆర్, హరీష్ రావులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు వీరిని విశ్వసించడం లేదని మంత్రి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో, పంచాయతీ ఎన్నికల్లో, ఉప ఎన్నికల్లో ఓటమి చెందారని వరుస ఓటములు తట్టుకోలేక ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించుకుంటూ రేవంత్ రెడ్డి సింహంలా ముందుకు సాగుతున్నారని అన్నారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ బిల్లుపై దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని గొంతెత్తిన నాయకులు రేవంత్ రెడ్డి అని మంత్రి అన్నారు.



తాను ధర్మపురి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణ చేస్తున్నారని అభివృద్ధి అంటే ఏమిటి చూపిస్తా ధర్మపురి రావాలని కేటీఆర్ కు మంత్రి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ ఏనాడు సంక్షేమం గురించి పట్టించుకోలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సంక్షేమ వసతి గృహాలకు ఒకదానికి కొప్పుల పక్కా భవనం నిర్మించలేదని మంత్రి ఆరోపించారు.

మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గౌరవం ఇచ్చి మాట్లాడాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచించారు. తాను త్వరలోనే సిరిసిల్లకు వస్తానని నేరెళ్ల దళితులపై జరిగిన దాడి పై ప్రశ్నిస్తానని దీనికి అప్పుడు అధికారంలో ఉన్న కేటీఆర్ సమాధానం చెప్పాలని మంత్రి అన్నారు. జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే సభలో 10 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఏం చేశారనే వివరణ ఇవ్వాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# శ్రీ మహాలక్ష్మి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు

జగిత్యాల, ఏప్రిల్ 19( భారత శక్తి ప్రతినిధి ):

ధర్మపురి లోని శ్రీ మహాలక్ష్మి ఆలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేట జిల్లా అనంతసాగర్ లోని శ్రీ సరస్వతి అమ్మవారి క్షేత్రం ఆధ్వర్యంలో ప్రతి యేటా సరస్వతి యజ్ఞం నిర్వహిస్తారు.

ఇందులో భాగంగా ఈ ఏడాది 518 వ సరస్వతి యజ్ఞాన్ని ధర్మపురిలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో సరస్వతి యజ్ఞం నిర్వహిస్తున్నారు. ధర్మపురిలో నిర్వహించే సరస్వతి యజ్ఞానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గోదావరి పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి

జగిత్యాల, ఏప్రిల్ 19 ( భారత శక్తి ప్రతినిధి ): ధర్మపురి పట్టణంలో గోదావరి నది ఒడ్డున ఆదివారం రోజున శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి నది ఒడ్డున గల సంతోషి మాత ఘాట్, మంగలి ఘాట్ లో చెత్తను తొలగించి పరిశుభ్రం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల, గ్రామస్తుల సౌకర్యార్థం ఈ యొక్క శ్రమదానం చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. నూతన మున్సిపల్ పాలక మండలి బాధ్యతలు స్వీకరించిన తర్వాత గోదావరి పరిశుభ్రత కు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది అని ఆమె తెలియజేశారు. ఆదివారం రోజున జరిగిన గోదావరి పరిశుభ్రత కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న ,కౌన్సిల్ సభ్యులు, ఆర్పిలు,



మున్సిపల్ సిబ్బంది,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



# నేడు విద్యాపీఠంలో ఆద్యశిల మహోత్సవం

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 19 :

సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఈనెల 20వ తేదీన ఆద్య శిల స్థాపనోత్సవ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. ఆశ్రమంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అష్టోత్తర శతావర్తన హనుమాన్ చాలీసా పారాయణ పురస్సర ఆద్య శిల స్థాపనోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు. 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. సాయంత్రం ఐదు గంటలకు భక్తులచే శిలలపై బీజాక్షరాలు రాయించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యాపీఠం సభ్యులు తోపాజి అనంత కిషన్, నీలం మధు, ప్రశాంత్ కుమార్, సెంథిల్ పాల్గొన్నారు.

# ఆరె కులం పై రీ సర్వే చేయాలి

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఏప్రిల్19:

ఆరె కుల సంక్షేమ సంఘం లోని జనాభాను రాష్ట్ర వ్యాప్తంగా తక్కువ గా చూపించడం దుర్మాగమని ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. హనుమకొండ బాలసముద్రం లోని ఆరె సంఘ భవన్ ట్రస్ట్ కార్యాలయం లో ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు,రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ, హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరె సంఘం నిర్వహించిన అంతర్గత సర్వే ప్రకారం, ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలలో ఆరె కుల జనాభా సుమారు 8 లక్షల వరకు ఉన్నారని,ప్రభుత్వం విడుదల చేసిన జన గణన లెక్కలలో కేవలం 1,10,631 గా చూపించడం అన్యాయమన్నారు. ఈ భారీ తేడా ఆరె కులానికి తీవ్ర నష్టం కలిగించే అంశమన్నారు.ఆరె కులస్తులు ప్రధానంగా వ్యవసాయం పై ఆధారపడి జీవనం సాగిస్తుందని,ఈ కులంలో ప్రచ్ఛన్న నిరుద్యోగం ఎక్కువగా ఉందన్నారు. విద్య,ఆదాయం,భూస్వామ్యం వంటి అన్ని రంగాలలో రాష్ట్ర సగటుతో పోలిస్తే వెనుకబడి ఉందని,ఇప్పటి వరకు ఆరె కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదన్నారు.రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోర్తాల చందర్ రావు లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఓబీసీ జాబితాలో ఆరె కులాన్ని చేర్చకపోవడం వల్ల



విద్య,ఉపాధి అవకాశాలలో కూడా నష్టపోతున్నారన్నారు.ఆరె కుల జనాభా పై రీ-సర్వే నిర్వహించి నిజమైన లెక్కలు వెల్లడించాలని,ఆరె కుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి కనీసం రూ.500 కోట్ల నిధులు కేటాయించాలని,ఆరె కులాన్ని తక్షణమే కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.దీనికి రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా అమోదించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు నాగుర్ల శంకర్ రావు,వలిగే సాంబరావు,సంపత్ రావు,ఆనంద్ రావు,మారుజోడు నర్సింహా రావు,ఇంగ్లే శివాజీ,సుకినే సంతాజీ,లాండిగా లక్ష్మణ్ రావు, సుకినే రాజేశ్వర్ రావు,జగన్ మోహన్,మటిక సంతోష్, దూమల సుధాకర్,హింగే రాజేశ్వర్ రావు,బాపూరావు,వంచనగిరి వీరేశం,వలిగే నర్సింగ రావు,దీపక్ జీ,గుండెకారి రవి,నమ్మ రావు,మనోహర్,ప్రభాకర్, సుబ్బరావు,మలహాల్ రావు, ధర్మ రావు, రవీందర్,శంకర్ రావ, యుగేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సమావేశానికి తరలిన రేగొండ నాయకులు.

రేగొండ,ఏప్రిల్ 19 (భారత శక్తి):హైదరాబాద్ తార్నాకలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన సభకు తెలంగాణ ఉద్యమ నాయకులు తరలి వెళ్లారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు ఉద్యమకారులు చేపట్టాల్సిన రూపకల్పన కార్యక్రమానికి రేగొండ తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు పత్తి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్కు వెళ్లారు.హైదరాబాదులో తార్నాకలో మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగేటువంటి తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో పాల్గొంటామని అధ్యక్షులు బుచ్చిరెడ్డి తెలిపారు. హైదరాబాద్ తరలి వెళ్ళిన వారిలో రేగొండ తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు పత్తి బుచ్చిరెడ్డి, గండి తిరుపతి గౌడ్, దాసరి తిరుపతిరెడ్డి, ఐలి శ్రీధర్ గౌడ్ వడ్లకొండ రమేష్



గౌడ్ కానుగంటి శ్రీనివాస్, బట్టు శ్రీనివాస్ మడికంటి ప్రభాకర్, సామర్ల శ్రీనివాస్,ఎల్దొండి అశోక్, మాచర్ల లింగమూర్తి, జంగిటి రాజు గుర్రాల సుమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్లు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19(భారత శక్తి): జిల్లాలో నిబద్ధతతో పనిచేస్తున్న నిజమైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు



చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని, అర్హత గల ప్రతి విలేకరికి కార్డు అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ), కమిటీ సభ్యులపై ఉందన్నారు.

అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవోలోని మార్గదర్శకాలను కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా క్రిమినల్ నేపథ్యం ఉన్న వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి కార్డులు జారీ చేయకూడదని ఆమె ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని, త్వరలోనే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ పూర్తిస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు అల్వాల హనుమంతు, కొండూరి రవీందర్, అల్లం అశోక్, ఆర్. మహేందర్, ఎం.ఏ. వసీం, రామెళ్ళ రాజేశ్వర్, సిరిపురం నాగరాజు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్సవాలు సమర్థవంతంగా నిర్వహించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19(భారత శక్తి):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా, నేటి 20 వ తేదీ నుండి, 26 వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.




శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పలు శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, పెయింటింగ్ లాంటి పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. ప్రత్యేక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. రైతు రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేయాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన - ప్రగతి -ప్రణాళిక కార్యాచరణలో ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని తెలిపారు. విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, డీఈవో భోజన్న, జెడ్పి సీఈవో

# ప్రభుత్వ అధికారులకు ఎవ్వరు లంచాలు ఇవ్వకూడదు: పైడి రాకేష్ రెడ్డి

## -అభివృద్ధికి మీడియా సహకరించాలి.
## -ఒకరిద్దరు చేసే అవినీతికి పూర్తిగా వ్యవస్థకు చెడ్డ పేరు వస్తుంది.

ఆర్మూర్, భారత శక్తి,ఏప్రిల్ 19:ఎమ్మెల్యే పైడి రాకెష్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ అందరితో కలిసి సమావేశం నిర్వహించారు.

ఇటీవల జరిగిన అభివృద్ధి పనులు జరగాల్సిన పనులను అడిగి తెలుసుకున్నారు.

ఎక్కడైతే సీసీ రోడ్డు మరియు బీటీ రోడ్లు అవసరం ఉందో వాటిని గుర్తించాలని డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూడాలని అధికారులను కోరారు .

వేసవిలో నీటి ఎద్దడి అనేది ఉండకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు .

అనంతరం మీడియాతో మాట్లాడుతు ప్రజలు ఎవ్వరు కూడా లంచాలు ఇవ్వకూడదని అలాగే మీడియా మిత్రులు కూడా అభివృద్ధికి సహకరించాలని మీడియాలో ఒకరిద్దరు మీడియా పేరుతో సామాన్య ప్రజలను బెదిరిస్తున్నారని ,దానిని మీడియా మిత్రులు గుర్తించాలని కోరారు .సక్రమమైన జర్నలిస్టుతో ఒకరిద్దరు చేసే అక్రమ పనుల వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందని తెలిపారు .మీడియా అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని ఏ ఒక్కరిని ఉద్దేశించి కాదని తెలిపారు.



# సినిమా

## పవన్ ఆరోగ్యంపై
# చిరంజీవి క్లారిటీ..
## ఫ్యాన్స్ ఆందోళన వద్దు!



తన సోదరుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ప్రముఖ నటుడు చిరంజీవి అప్‌డేట్ ఇచ్చారు. పవన్ ఆరోగ్యం విషయంలో ఆందోళన అవసరం లేదన్నారు. ''కల్యాణ్ బాబుకు శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగింది. ప్రస్తుతం పవన్ ఆరోగ్యం నిలకడగానే ఉంది. బాగా కోలుకుంటున్నాడు. తను సాధారణ స్థితికి వచ్చేందుకు వారం సమయం పడుతుందని వైద్యులు చెప్పారు. పవన్ కోలుకోవాలని ప్రార్థించిన వారందరికీ ధన్యవాదాలు'' చెబుతూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. మరోవైపు, అల్లు అర్జున్, ఎన్టీఆర్ తదితర సినీ ప్రముఖులు పవన్ ఆరోగ్యంపై స్పందించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.

''ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారు పూర్తిగా కోలుకోవాలని, ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా. ఆయన త్వరలోనే పూర్తి శక్తితో తిరిగి రావాలని కోరుకుంటున్నా''

**అల్లు అర్జున్**

''ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. పునరుత్తేజం, సంపూర్ణ ఆరోగ్యంతో ఆయన తిరిగి ప్రజా సేవలో నిమగ్నమవుతారని ఆశిస్తున్నా''

**ఎన్టీఆర్**

''ప్రియమైన మామయ్య మీరు త్వరగా కోలుకోవాలి. ప్రజల ప్రేమాభిమానాలతో పాటు నా ప్రేమ కూడా మీతోనే ఉంటుంది. సర్జరీ విజయవంతమైంది. మీరు అతి త్వరలోనే మళ్లీ ప్రజలకు సేవ చేయడాన్ని నేను చూస్తానని ఆశిస్తున్నా. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండండి''

**సాయిదుర్గా తేజ్**

''మీరు అతి త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. సోదరా''

**రైటర్ కోన వెంకట్**

శుక్రవారం ఉదయం పాలనా పరమైన అంశాలపై అధికారులతో చర్చిస్తున్న సమయంలో పవన్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పలు వైద్యపరీక్షలు నిర్వహించిన జూబ్లీహిల్స్ అపోలో వైద్యులు.. శనివారం సాయంత్రం శస్త్ర చికిత్స చేశారు. కనీసం పది రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. పవన్ ఆరోగ్యంపై ప్రధాని మోదీ ఇప్పటికే ఆరా తీశారు. ఫోన్‌లో యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



## ప్రాజెక్టులతో
# రాశీ ఖన్నా బిజీ..!


తెలుగులో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న నటి రాశీ ఖన్నా, ప్రస్తుతం బాలీవుడ్‌లోనూ వరుస అవకాశాలతో దూసుకెళ్తున్నారు. దక్షిణాదిలో విజయవంతమైన కెరీర్‌ను కొనసాగిస్తూనే, హిందీలోనూ చేతి నిండా క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా మారారు. ప్రస్తుతం ఆమె ప్రముఖ దర్శకుడు అనీస్ బాజ్మీ తెరకెక్కిస్తున్న ఓ చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాలో అక్షయ్ కుమార్, విద్యా బాలన్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా, రాశీ ఖన్నా కీలక పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్ సెట్లోని సరదా క్షణాలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు. సహనటి విద్యా బాలన్ తనకు ప్రేమగా ఓ బాక్స్ డోనట్స్ బహుమతిగా ఇచ్చారని, ఆ ఫొటోలను షేర్ చేశారు. "ఈ డోనట్స్ అందించిన స్వీటెస్ట్ విద్యా బాలన్ మ్యామ్‌కు థ్యాంక్స్" అంటూ తన పోస్టులో రాశీ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, రాశీ ఖన్నా నటించిన 'లుక్కే' అనే వెబ్ సిరీస్ మే 8న అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానుంది. 8 ఎపిసోడ్ల ఈ మ్యూజికల్ యాక్షన్ డ్రామా సిరీస్‌లో ఆమె ప్రధాన పాత్ర పోషించారు. వీటితో పాటు షాహిద్ కపూర్, విజయ్ సేతుపతిలతో కలిసి 'ఫర్జీ' సీజన్ 2లో, విక్రాంత్ మాస్సేతో 'తలాఖో మే ఏక్', ఆర్. మాధవన్‌తో 'బ్రిడ్జ్' వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు కూడా రాశీ చేతిలో ఉన్నాయి.

## 'మైసా' కోసం
## బ్యాంకాక్‌లో శిక్షణ



'మైసా' సినిమాతో తనలోని యాక్షన్ కోణాన్ని ప్రేక్షకులకు రుచి చూపించేందుకు సిద్ధమవుతోంది నటి రష్మిక. ఆమె నటిస్తున్న ఈ నాయికా ప్రాధాన్య చిత్రాన్ని రవీంద్ర పుల్లె తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా త్వరలో కేరళలో 16రోజుల పాటు సాగే కీలక యాక్షన్ షెడ్యూల్‌ని ప్రారంభించుకోనుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర పోరాట ఘట్టాల కోసం ప్రత్యేకంగా సన్నద్ధమవుతోంది రష్మిక. దీనిలో భాగంగా ప్రస్తుతం బ్యాంకాక్‌కు వెళ్లి కఠినమైన స్టంట్, కాంబాట్ ట్రైనింగ్ తీసుకుంటోంది.

## 'సిఫ్పా'గా
# దక్షిణాది నిర్మాతల ఐక్యత



దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ చిత్ర పరిశ్రమలకు చెందిన ప్రముఖ నిర్మాతలు, ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు ఏకతాటిపైకి వచ్చారు. సినీ నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న తీవ్రమైన సవాళ్లను సమష్టిగా ఎదుర్కోవాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా 'సౌత్ ఇండియన్ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్' (SIFPA) పేరుతో ఒక కొత్త సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్‌లోని దసపల్లా హోటల్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానాలు చేశారు. థియేట్రికల్ నిబంధనలు, 8 వారాల ఓటీటీ విడుదల గడువు వంటి కీలక అంశాలపై పరిశ్రమలోని ఇతర వర్గాలు తమతో సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడాన్ని ఈ సమావేశం తీవ్రంగా ఖండించింది. వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తున్న సినిమా నిర్మాణ వ్యవస్థను ఒక్కసారిగా మార్చడం సాధ్యం కాదని, ఇలాంటి ఆకస్మిక మార్పులు నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం చూపుతాయని, గందరగోళానికి దారితీస్తాయని నిర్మాతలు అభిప్రాయపడ్డారు. నిర్మాత ప్రయోజనాలను దీర్ఘకాలికంగా కాపాడే లక్ష్యంతోనే 'సిఫ్పా'ను ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేశారు. తక్షణ సమస్యల పరిష్కారం, నాలుగు పరిశ్రమల మధ్య సమన్వయం కోసం ప్రతి పరిశ్రమ నుంచి ప్రతినిధులతో ఒక ఉన్నతస్థాయి స్టీరింగ్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మాతలకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న నిర్మాణ ప్రక్రియలు, హక్కుల విక్రయాలు, విడుదల ప్రణాళికలను యథాతథంగా కొనసాగించాలని తెలిపారు. ముఖ్యంగా, ఓటీటీ విడుదల గడువుకు సంబంధించి ఏ సంఘానికి గానీ, రంగానికి గానీ ఎలాంటి హామీ పత్రాలు ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇలాంటి నిబంధనలపై సమిష్టి చర్చల ద్వారానే తుది నిర్ణయం తీసుకోవాలని, అప్పుడే నిర్మాతలకు ఆర్థికంగా ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సినిమాకు ప్రాథమిక పెట్టుబడిదారు, నష్టభయాన్ని భరించేది నిర్మాతే కాబట్టి, పరిశ్రమకు సంబంధించిన అన్ని నిర్ణయాధికార ప్రక్రియలలో నిర్మాతదే సార్వభౌమాధికారం అని ఈ సమావేశం పునరుద్ఘాటించింది. ఈ కొత్త స్టీరింగ్ కమిటీ తరచూ సమావేశమై నిర్మాత ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందని ప్రకటనలో తెలిపారు.

## 17 రోజుల్లో రూ.200 కోట్లు..
# రికార్డులు బద్దలు కొడుతున్న 'వాళా 2'

మలయాళ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది 'వాళా2'. కొత్త నటీనటులతో సావిన్ ఎస్ఏ రూపొందించిన ఈ మూవీ ఇప్పటివరకూ రూ.200 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మలయాళ ఇండస్ట్రీలో అతి తక్కువ సమయంలో కేవలం 17 రోజుల్లోనే ఈ స్థాయి వసూళ్లు రాబట్టం విశేషం.

**టాప్ చిత్రాల్లో ఒకటిగా..**

'వాళా2' బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లు మార్కును దాటడంతో మరో రికార్డును కూడా సృష్టించింది. మలయాళ చిత్ర పరిశ్రమలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్5 చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ మూవీ కన్నా ముందు నెం.1 స్థానంలో లోక చాప్టర్1: చంద్ర' (రూ.300 కోట్లు) ఉండగా ఆ తర్వాత 'ఎల్2: ఎంపురాన్', 'మంజుమ్మల్ బాయ్స్', 'తుడరుమ్', చిత్రాలు ఉన్నాయి.

**తెలుగులోనూ వస్తోంది..**

'వాళా' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన చిత్రమే 'వాళా: బయోపిక్ ఆఫ్ ఎ బిలియన్ బ్రోస్'. హషీర్, అలన్, అజిన్, వినాయక్ అనే విద్యార్థుల జీవితంలో జరిగిన సంఘటనల సమాహారమే ఈ చిత్రం. రూ.5కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ ఏప్రిల్ 2న మలయాళంలో విడుదలైంది. తొలి రోజు నుంచే హిట్ టాక్‌ను సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది.




తెలుగు నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రానికి ఒక నిర్మాత కావడం గమనార్హం. మలయాళంలో హిట్ అయిన నేపథ్యంలో షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఏప్రిల్ 24న ఈ మూవీని తెలుగులోనూ విడుదల చేస్తున్నారు.

# మాలల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రపూరిత వైఖరి మార్చుకోవాలి

* రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక వర్గం పట్ల అత్యంత ప్రేమ చూయించడం రాజ్యాంగ విరుద్ధం
* మాలలకు వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్న గుంటనక్కల భరతం పడతాం
* మాలల ఐక్య సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ సమావేశం

మెదక్, ఏప్రిల్ 19 (భారత శక్తి న్యూస్): మెదక్ టి ఎన్ జి ఓ భవనంలో ఆదివారం నాడు మాలల ఐక్యత సంఘం ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాలల సంఘాల రాష్ట్ర స్థాయి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక శాఖ ద్వారా సమగ్ర ఇంటింటి సర్వే చేసి విడుదల చేసిన సామాజిక ఆర్థిక విద్య ఉద్యోగ రాజకీయ కుల సర్వే తప్పుల తడకగా ఉందని ఈ తప్పుల తడక జనాభాను ఆధారంగా చేసుకొని ఎలాంటి విధాన నిర్ణయాలు తీసుకోవద్దని ఎందుకంటే భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 246 ఉల్లంఘిస్తూ, కేంద్ర గణాంకాల చట్టం 1948కి వ్యతిరేకంగా ఎలాంటి చట్టబద్ధత లేని ఈ కుల జనాభా సర్వే డాటా లో మాల,మాల అనుబంద కులాల జనాభాను ఉద్దేశపూర్వకంగా కుట్రలు, కుతంత్రాలతో మాల మాల కుల అనుబంధ కులాలను జనాభా ప్రాతిపదికన అత్యంత కుట్రపూరితంగా అమాంతం గణంకాలు తగ్గించి చూపెట్టారు.ఎస్సీ ఉప వర్గీకరణకై ఏకసభ్య కమిషన్ షమీమ్ అత్తర్ రిపోర్టులో అందుబాటులో ఉన్న 2011 జనాభా లెక్కలు అంటూ మాలల జనాభా 15 లక్షల 27 వేల 143 గా చూపారు. ఇప్పుడు 2026 లో రాష్ట్ర ప్రభుత్వ ఇంటింటి కుల సర్వే పేరుతో ఏకంగా 55,889 మందిని తగ్గించి 14 లక్షల 77,254గా చూపారు అంతేకాక మాల అనుబంధ కులం అయినా మన్నే కులం షమీమ్ అక్తర్ రిపోర్టులో 29,656 జనాభా చూపి ఇప్పుడు ఏకంగా 17,793 తగ్గించి కేవలం 11,863 గా చూపారు. ఇది ఏ విధంగా సాధ్యమవుతుంది ఇది కచ్చితంగా కుట్రనే. ఊరికి పది కుటుంబాలు ఉండని రెడ్ల కుటుంబాలు ఉంటాయి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల సర్వే పేరుతో రెడ్ల కుటుంబాలు 5,85,525 పేర్కొనగా వారి జనాభా 17,06,867 చూపారు. అదేవిధంగా మాదిగల కుటుంబాలు 11 లక్షల 36వేల 320 చూపి, వారి జనాభా 36 లక్షల 54, 477 గా చూపారు. ఇదే మాదిగల జనాభా 2011 జనాభా షమీమ్ అత్తర్ రిపోర్టులో 32 లక్షల 33,642గా చూపారు అంటే 15 సంవత్సరాలలో మాదిగలు అమాంతం 4 లక్షల 20,835 పెరుగారు. ఈ లెక్కన రాష్ట్రంలో పరిపాలన ఉన్న రెడ్డి కులస్తుల జనాభా వారికి అనుకూలంగా వ్యవహరించే మాదిగ కులాల జనాభా అమాంతం పెరిగి మిగతా కులాల జనాభా ఏ విధంగా తగ్గుతుందో సమాధానం చెప్పాలి. ఇవన్నీ సూక్ష్మంగా సమీక్షిస్తే తెలంగాణ రాష్ట్రంలో మాల కులానికి వ్యతిరేకంగా ఏదో శక్తి పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారని స్పష్టంగా తెలుస్తుంది. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున ముఖ్యమంత్రి రేవంత్ మాదిగ మాట్లాడిన తీరు మా సమీక్షలకు ఊతమిస్తున్నాయి ఆయన వెనుక గుంతలు తవ్వుతున్నారని గుంట నక్కలు, నల్లి కుంట్లోల్ల భరతం మీరు పట్టాలని, రేవంత్ రెడ్డి మాలలపై కుట్రపూరితంగా కక్షగట్టి మరి మాదిగల తో తిట్టించేందుకే ఆ సంఘం పెట్టించారని రాష్ట్రంలో పెద్ద చర్చ జరుగుతుంది. ఇలాంటి కుట్రలను ఆపకుంటే రాబోయే రోజుల్లో బాబాసాహెబ్ అసలైన వారసులైన తెలంగాణ మాలలు మా మాల కులానికి వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్న నల్లికుంట్లోల్ల గుంట నక్కల భరతం పడతామని మాల సంక్షేమ సంఘం హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో జెల్లా సుధాకర్, మనోహర్, ఆకుల పెంటయ్య, బొమ్మల మైసయ్య, మాసాయిపేట మల్లేశం, దుబాసి సంజీవ్, హనుమకొండ దేవయ్య,గజ్జల రవికుమార్ , కొల్చారం యాదగిరి,మాల తదితరులు పాల్గొన్నారు.






## పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, ఏప్రిల్ 19(భారతశక్తి ప్రతినిధి): 1982 సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం నాడు 44 సంవత్సరాల తర్వాత ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్నిపంచుకున్నారు. గురువులు, పాఠశాల రోజులు, స్నేహితులతో గడిపిన జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ "స్నేహానికన్నా మిన్న లోకాన లేదు" అని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించడం అభినందనీయమని పేర్కొన్నారు. రక్తసంబంధం కన్నా స్నేహబంధం గొప్పదని చెప్పారు. ఈకార్యక్రమంలో గురువులను శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు పొందారు.ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన మిత్రులు రమేష్, చింతగోపాల్, అశోక్ కుమార్, శ్రీనివాస్, అమ్రాది మల్లికార్జున్, కరుణాకర్, లింగం, మేడం కృష్ణ, పద్మలత, గీత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి

: మెదక్ ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు




మెదక్, (భారత శక్తి న్యూస్) ఏప్రిల్ 19: కౌడిపల్లి మండల పరిధిలోని రైలాపూర్ గ్రామంలో శనివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ కుర్మ స్వప్న షేకులు అధ్యక్షతన,స్థానిక ఎస్సై అమర్ నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితంగా ఉండవచ్చని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు హెచ్చరించిన ఎస్పీ,ప్రమాదం జరిగినప్పుడు వెంటనే స్పందించి 108కు సమాచారం అందించాలని కోరారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించిన వారికి ప్రభుత్వం తరపున రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమానికి ముందు రైలాపూర్ గేటు నుంచి గ్రామస్తులు,యువకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఎల్ఈడి టీవీ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణపై వీడియో ప్రదర్శించారు.ప్రాథమిక పాఠశాలలో ఎస్పీ శ్రీనివాసరావు మొక్కలు నాటారు. నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ కౌడిపల్లి మండలంలో జాతీయ రహదారి ఉండటంతో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రమాద ప్రదేశాల్లో సేఫ్టీ బోలార్డ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2024తో పోలిస్తే 2025లో రోడ్డు ప్రమాద మరణాలు 61 తగ్గినట్లు వెల్లడించారు.డి డబ్ల్యు ఓ హేమ భార్గవి మాట్లాడుతూ నిర్లక్ష్యం మద్యం సేవించి నడపడం డ్రైవింగ్ లో పోటీ తత్వంతోనే ప్రమాదాల సంఖ్య పెరుగుతుందని అన్నారు నిబంధనలను పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవు అని అన్నారు అనంతరం అతిధులను పంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు శాలువాలతో సత్కరించారు గ్రామ శివారు వరకు డివైడర్ ఏర్పాటు చేయాలని ఎస్పీ శ్రీనివాసరావుకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,తాసిల్దార్ కృష్ణ, ఏపీఎం సంగీత, ఉపసర్పంచ్ సంతోష్, వార్డు సభ్యులు. పోలీసు అధికారులు, గ్రామస్తులు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భరణి నక్షత్రం సందర్భంగా
## యమధర్మరాజు స్వామివారికి ప్రత్యేక పూజలు



జగిత్యాల, ఏప్రిల్ 19(భారత శక్తీ ప్రతినిధి): ఆదివారం రోజున భరణి నక్షత్రం సందర్భంగా అనుభంద దేవాలయం అయిన శ్రీ యమధర్మరాజు స్వామి వారి ఆలయంలో శ్రీ యమధర్మరాజు స్వామి వారికి పురుషసూక్తం, శ్రీ లక్ష్మీ సూక్తం, మన్య సూక్తంతో అభిషేకం ఆయుష్యహోమం తో ప్రత్యేక పూజలు,హారతి,మంత్రపుష్పం కార్యక్రమములు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్,అర్చకులు నేరెళ్ల వంశీకృష్ణ , నేరెళ్ల విజయ్ , వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్ , నంబి అరుణ్ కుమార్ , సిబ్బంది అర్చకులు మరియు అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి

* ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
* రంజిత్ కుమార్.. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నర్సాపూర్



నర్సాపూర్, ఏప్రిల్ 19 (భారత శక్త న్యూస్): నర్సాపూర్ మండల పరిధిలోని రుస్తుంపేట్ గ్రామంలో ఆదివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామంలో హెల్మెట్లు ధరించి ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, నర్సాపూర్ ఎస్ ఐ రంజిత్ కుమార్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితంగా ఉండవచ్చని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు హెచ్చరించిన ఎస్సై,ప్రమాదం జరిగినప్పుడు వెంటనేస్పందించి 108కు సమాచారం అందించాలని కోరారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించిన వారికి ప్రభుత్వం తరపున రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమానికి ముందు రుస్తుంపేట గ్రామంలో గ్రామస్తులు,యువకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. మన గ్రామాలకు పక్కనే జాతీయ రహదారి ఉండటంతో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రమాద ప్రదేశాల్లో సేఫ్టీ బోలార్డ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు, నిర్లక్ష్యం తో మద్యం సేవించి వాహనాలు నడపడం డ్రైవింగ్ లో పోటీ తత్వంతోనే ప్రమాదాల సంఖ్య పెరుగుతుందని అన్నారు, నిబంధనలను పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవు అని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్స్ గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## నిజామాబాద్ జిల్లా
## నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్

నిజామాబాద్,ఏప్రిల్ 19(భారత శక్తి ): 202526 సంవత్సరానికి పాడి గెదేల పెంపకం పథకానికి అర్హులైన నిరుద్యోగ యువతీయువకులు ధరఖాస్తు చేసుకోవాలని కార్యనిర్వహక సంచాలకులు శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తు చేసుకున్నవారు సంబంధిత మున్సిపల్ లేదా మండలపరిషత్ కార్యాలయంలో ఆన్ లైన్ దరఖాస్తు నకలును సమర్పించాలని తెలిపారు. అభ్యర్థులు ఆన్ లైన్ లో ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం సమర్పించాలన్నారు. పాడి గెదేల పథకం కోసం కనిసం 10 గుంటల భూమి కలిగి ఉండాలి, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు అవసరమవుతాయన్నారు. ఆసక్తి గల షెడ్యూల్డ్ కులాలకు చందిన నిరుద్యోగ యువతి యువకులు ఈ నెల 23వ తేదీ లోపు https://tgobmms.cgg.gov.in వెబ్ సైట్ నందు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఉమెన్స్ లీడర్ షిప్ నేషనల్ అవార్డు అందుకున్న శ్రీలత తిరుపతి గౌడ్



రేగొండ, ఏప్రిల్ 19(భారత శక్తి):భూపాలపల్ల జిల్లా రేగొండ మండలం బాగిర్తిపేట గ్రామానికి చెందిన మహిళా సర్పంచ్ పెరమండ్ల శ్రీలత తిరుపతి గౌడ్ ఉమెన్స్ లీడర్ షిప్ నేషనల్ అవార్డు బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్ఎ) వారిచే అందుకున్నారు.బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా అందించే అవార్డులో భాగంగా బాగర్తిపేట సర్పంచ్ పెరమండ్ల శ్రీలత బెస్ట్ నేషనల్ ఉమెన్స్ షిప్ అవార్డుకు ఎంపికగా ఇటీవల బిఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా ఎంపికైనట్లు ఆహ్వాన పత్రాన్ని అందించినట్లు జిల్లా అధ్యక్షులు తాటికంటి ఐలయ్య తెలిపారు. మహిళా సర్పంచ్ శ్రీలత గ్రామంలో మహిళల సమస్యల పట్ల స్పందించడం, సేవా కార్యక్రమాలు చేయడం వంటివి కలిగి ఉండి ప్రజాసేవకు ముందుకు వచ్చి సర్పంచిగా శ్రీలత గెలవడంతో ఆమె ప్రతిభను గుర్తించి బెస్ట్ ఉమెన్స్ షిప్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారన్నారు. ఈ మేరకు శ్రీలత తిరుపతి గౌడ్ ను హైదరాబాదులో 19న జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రముఖుల పాల్గొన్న కార్యక్రమంలో సన్మానించి బెస్ట్ ఉమెన్స్ షిప్ నేషనల్ అవార్డును సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా సర్పంచ్ శ్రీలత తిరుపతి గౌడ్ మాట్లాడుతూ పదవి రాకముందే మహిళల సమస్యల పట్ల స్పందించడం, తన వంతు ఆర్థిక సహాయ సహకారాలకు గుర్తింపుగా అవార్డు రావడం సంతోషంగా ఉందని, ప్రజా ప్రతినిధిగా గ్రామాన్ని అభివృద్ధి చేయడంతో పాటు మహిళా సమస్యల సాధనకు తన వంతు కృషి తప్పకుండా ఉంటుందని శ్రీలత తిరుపతి గౌడ్ పేర్కొన్నారు.

# ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరం మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

: **రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్-పటేల్ రమేష్ రెడ్డి**

సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 19: మహిళలు ఉచిత కొట్టు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మదర్ ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ వజ్ర సంధ్యారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి రమేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు.మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించడానికి ఇటువంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. టైలరింగ్ వంటి ఉపాధి ఆధారిత శిక్షణల ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందడమే కాకుండా కుటుంబ ఆర్థిక పరిస్థితులను కూడా మెరుగుపరచగలరని అన్నారు.ఈ శిక్షణ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, సంస్థ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన వేడుకలు

దుబ్బాక, ఏప్రిల్ 19 (భారత శక్తి): దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. హబ్సిపూర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన పార్టీ నాయకుల మధ్య కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారికీ పార్టీ నాయకులు, ఏఎంసీ చైర్మన్ కొంగరి రవి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లు గారి రామచంద్రారెడ్డి, 19వ వార్డు ఇంచార్జ్ సిరిసిల్ల నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని, ఆయన నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

### తుక్కాపూర్ స్మృతి వనంలో

# ఘనంగా సీఎస్ఆర్ జన్మదిన వేడుకలు

* **నా జీవితం దుబ్బాక ప్రజల సేవకే అంకితం**
* **దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

దుబ్బాక , ఏప్రిల్ 19 (భారత శక్తి) : దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు తొగుట మండలంలోని తుక్కాపూర్ స్మృతి వనంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి తన తండ్రి ఆశీర్వాదం పొందారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని అభిమానులు కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తన జీవితం పూర్తిగా దుబ్బాక ప్రజల సేవకే అంకితం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట ఏఎంసీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), చేగుంట ఏఎంసీ చైర్మన్ తాడెం వెంగళరావు, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, బూస నిరంజన్ రెడ్డి, యెన్నం భూపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, రవీందర్, తాండ్ర విజయపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, స్వామి, సంద్రుగు శ్రీకాంత్, ప్రవీణ్, నరసింహులు గౌడ్, సిద్ధి శ్రీనాకర్ రెడ్డి, గంట రవీందర్, గోపాల్, బండారు లాలు, కర్నాల శ్రీనివాస్ రావు, మాసంపల్లి మహేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఉప్పలయ్య, తిరుపతి తదితర కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





### ఉచిత వైద్య శిబిరాన్ని

## ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్‌చెరు ఏప్రిల్ 19 (భారత శక్తి) : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో మురళీకృష్ణ బెండపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పటాన్‌చెరు సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి . ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సునీత కృష్ణం రాజు, కృష్ణం రాజు, శ్రీధర్ చారి, నర్రా బిక్షపతి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# మీ కొడుకుకు జరిగినా చిన్న ఘటనే అంటారాపొంగులేటి

: **రెడ్కో మాజీ చైర్మన్ వై సతీష్ రెడ్డి**

ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19 (భారత శక్తి) : మేడారంలో పూజారి కుమారుడి కాలు పోవడం చిన్న ఘటన అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించి మీ కుమారుడికి కూడా ఇలాగే జరిగితే చిన్న ఘటనే అంటారా మంత్రి అని మాజీ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు.

* **మంత్రుల ధనదాహంతోనే పసివాడికాళ్లు పోయాయి**
* **ఇప్పుడు చిన్న ఘటన అంటూ అహంకారం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం**



ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారంలో సమ్మక్క సారలమ్మ గద్దెల దగ్గర రాయి ఊడిపడి పూజారి కుమారుడు కాలు కోల్పోయిన ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు, రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ఖండించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరోసారి తన అహంకారాన్ని చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్కారు నిర్లక్ష్యం, మంత్రుల అవినీతి వల్ల పూజారి కుమారుడు ఒక కాలు పూర్తిగా కోల్పోయి.. మరో కాలు విరిగిపోయి బెడ్ మీద ఉంటే.. అది చిన్న ఘటన అని మంత్రి పొంగులేటి పదే పదే మాట్లాడటం.. దుర్మార్గమన్నారు. కనీసం మానవత్వం కూడా లేకుండా మంత్రి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అదే మంత్రి పొంగులేటి కుమారుడు తప్పు చేశాడని.. నిజాయితీ గల ఒక అధికారి కేసు పెడ్తే ఆయనను సస్పెండ్ చేయించారని.. మరి ఇక్కడ మంత్రుల అవినీతి వల్లే చిన్న బాబు కాళ్లు కోల్పోయాడని.. దానికి ఎవరిపై చర్యలు తీసుకోవాలని ప్రశ్నించారు. తప్పు చేసిన కొడుకు మీద కేసు పెడితే పెద్ద విషయం.. అదే ఏ పాపం తెలియని పసివాడి కాళ్లు పోతే మాత్రం అది చిన్న విషయమా అని ప్రశ్నించారు. మేడారంలో పూజారి కుమారుడికి జరిగినట్టే.. మంత్రి పొంగులేటి కుమారుడికి కూడా జరిగి ఉంటే ఇలాగే.. చిన్న ఘటన అని మాట్లాడేవారా అని ప్రశ్నించారు. జిల్లాకు వెళ్లిన మంత్రి కనీసం.. కాలు కోల్పోయిన ఆ పసివాడిని.. పూజారి కుటుంబాన్ని పరామర్శించకపోవడం దారుణమన్నారు. సర్కారు.. మంత్రుల అవినీతికి ఇంకెంతమందిని బలిచేసి.. మన్ను తిన్న పాములా ఉంటారని తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేక.. ఈ ముగ్గురి ధనదాహానికి ఓ పసివాడి జీవితం ఆగమయ్యిందని.. దాన్ని చిన్న విషయం అంటూ మాట్లాడి మంత్రి తన అహంకారాన్ని బయటపెట్టుకున్నారన్నారు. ఇప్పటికైనా.. ముగ్గురు మంత్రులు తాము తప్పు చేశామని.. తప్పుగా మాట్లాడామని.. చెంపలు వేసుకుని.. ఆ పూజారి కాళ్లపై పడి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తమ ధన దాహంతో వనదేవతలను సైతం మోసం చేసిన మంత్రులు.. అమ్మవార్ల గద్దెల దగ్గర పొర్లు దండాలు పెట్టినా తక్కువేనని సలహా ఇచ్చారు.




### గాడ్జెట్‌ల లేని బాల్యం పై

# జీఎంఆర్ అవగాహన రన్

* **ఆకట్టుకున్న జీఎంఆర్ 1కే రన్**

సిద్దిపేట, ఏప్రిల్ 19 (భారత శక్తి): విద్యార్థులు చిన్న వయసులోనే సెల్‌ఫోన్లు, టీవీలకు బానిసలు కాకుండా చూడాలని సిద్దిపేట రూరల్ ఎస్సై రాజేష్, రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నూనిగాని రాజు సూచించారు. ఆదివారం జీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి రూరల్ పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించిన "జీఎంఆర్ 1కే రన్ - గాడ్జెట్‌ల లేని బాల్యం" కార్యక్రమాన్ని ఎస్సై రాజేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎంఆర్ డైరెక్టర్లు హరిపాల్, సాయినాథ్, సంపత్, రాజు, మాళవిక మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "గాడ్జెట్‌ల లేని బాల్యం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు. పిల్లల స్క్రీన్ టైమ్ తగ్గించి, అవుట్‌డోర్ ఆటలకు ప్రోత్సహించాలని సూచించారు.కార్యక్రమంలో విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే జైలు శిక్ష తప్పదు: సిరిసిల్ల ఎస్పీ

* **18 మందికి జైలు శిక్ష విధించిన సిరిసిల్ల కోర్టు.**
* **మద్యం తాగి వాహనం నడిపితే భవిష్యత్తు అంధకారం.**

రాజన్న సిరిసిల్ల (భారత శక్తి)ఏప్రిల్ 19: జిల్లాలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 20 మందిని పోలీసులు కోర్టులో హాజరుపరచగా, మేజిస్ట్రేట్ ప్రవీణ్ వారికి జైలు శిక్షలు మరియు భారీ జరిమానాలు విధిస్తూ తీర్పునిచ్చారు. వీరిలో 9 మందికి ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ.4000 జరిమానా, ఏడుగురికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.5000 జరిమానా, మరో ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ.5000 జరిమానా విధించారు. మిగిలిన ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే వెల్లడించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా "Arrive Alive" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, మీ నిర్లక్ష్యం వల్ల ఎదుటివారి కుటుంబాల్లో విషాదం నింపవద్దని ఆయన హెచ్చరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడితే కేవలం జైలు శిక్షే కాకుండా, భవిష్యత్తులో ఉద్యోగ ప్రయత్నాల్లో పోలీస్ వెరిఫికేషన్ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.



జిల్లా వ్యాప్తంగా తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# పంటల మద్దతు ధర ప్రకటనలకే కేంద్రం పరిమితం : మంత్రి తుమ్మల

హైదరాబాద్ (భారత శక్తి)ఏప్రిల్ 19: మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడానికి కేంద్రం ఈ సీజన్‌లో నైనా ముందుకు రావాలని , కొనుగోలు చేస్తున్న శనగ, పొద్దుతిరుగుడు పంటలపై ఉన్న 25 శాతం పరిమితిని ఎత్తివేసి, పూర్తిగా కొనుగోలు చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. రైతుల ఆదాయాన్ని పదేళ్లలో 2024 కల్లా రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆ హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మంత్రి తుమ్మల విమర్శించారు. పంటలకు మద్దతు ధర ప్రకటించడం, ప్రతి సంవత్సరం పెంచడం వరకే కేంద్రం పరిమితమైందని, వాస్తవ కొనుగోళ్ల విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు



వ్యవహరిస్తోందని తెలిపారు. మద్ధతు ధరకు మార్కెట్ ధరకు భారీ వ్యత్యాసం ఉన్నప్పుడు కూడా పంటల కొనుగోళ్లకు రాష్ట్రాలకు మద్దతు ఇవ్వకపోవడం ఏ రకంగా రైతులు అర్థం చేసుకోవాలి.? రైతు ఆదాయం రెట్టింపు చేస్తామన్న మాటలు ఏమయ్యాయో కేంద్రం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో పండిన పంటలను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయకుండా, కేంద్ర పరిమితులు విధించడం రైతుల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా అధికంగా వరి ఉత్పత్తి అయినప్పటికీ, ధాన్యం సేకరణను ప్రతి సంవత్సరం తగ్గించడం, దొడ్డు బియ్యం సేకరణ విషయంలో మాట మార్చడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని తెలిపారు. సోయాబీన్, చిక్కుడు, వేరుశనగ, పెసలు, పొద్దుతిరుగుడు వంటి పంటల విషయంలో మొత్తం ఉత్పత్తిలో కేవలం 25 శాతం మాత్రమే కొనుగోలు చేస్తామని కేంద్రం పరిమితులు విధించడం వల్ల, మిగిలిన పంటను మద్దతు ధర చెల్లించి రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాల్సి వస్తోందని చెప్పారు.

# హైదరాబాద్ పోలీసుల 'ఆపరేషన్ ఆక్టోపస్ 2.0'..

హైదరాబాద్, ఏప్రిల్ 19, (భారత శక్తి) : దేశవ్యాప్తంగా విస్తరించిన భారీ సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను హైదరాబాద్ నగర పోలీసులు ఛేదించారు. 'ఆపరేషన్ ఆక్టోపస్ 2.0' పేరుతో చేపట్టిన ఈ ఆపరేషన్‌లో భాగంగా 9 రాష్ట్రాల్లో 32 మంది బ్యాంకు అధికారులతో సహా మొత్తం 52 మందిని అరెస్టు చేశారు. ఈ వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. వారం రోజుల పాటు 16 ప్రత్యేక పోలీసు బృందాలు మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్ రాష్ట్రాల్లో ఏకకాలంలో ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అరెస్టయిన వారిలో సైబర్ నేరాళ్లకు సహకరించిన 32 మంది బ్యాంకు అధికారులు, మోసపూరిత లావాదేవీల కోసం తమ ఖాతాలను వాడటానికి అనుమతించిన 15 మంది మ్యూల్ ఖాతాదారులు, నేరగాళ్లకు ఈ ఖాతాలను అందించే ఐదుగురు మధ్యవర్తులు ఉన్నారు.ఇండస్ఇండ్ బ్యాంకుకు చెందిన ఆరుగురు, బంధన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెందిన ఐదుగురు చొప్పున, ఫెడరల్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకుకు చెందిన నలుగురు చొప్పున అధికారులతో పాటు మరో ఐదు ప్రైవేట్ బ్యాంకులకు చెందిన అధికారులు కూడా అరెస్టయిన వారిలో ఉన్నారు. నిందితుల నుంచి 26 మొబైల్ ఫోన్లు, 14 చెక్ బుక్కులు, ఒక ల్యాప్‌టాప్, 21 షెల్ కంపెనీ స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. పెట్టుబడుల మోసాలు, ట్రేడింగ్ ఫ్రాడ్స్, 'డిజిటల్ అరెస్ట్' వంటి సైబర్ నేరాలు పెరిగిపోవడంతో ఈ ఆపరేషన్ చేపట్టామని సజ్జనార్ తెలిపారు. ఫిబ్రవరి 2026లో 'ఆపరేషన్ ఆక్టోపస్ 1' ద్వారా రూ. 150 కోట్ల లావాదేవీలకు సంబంధించిన 117 మందిని అరెస్ట్ చేశామని, దానికి కొనసాగింపుగా బ్యాంకు అధికారులను లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్ ప్రారంభించామని వివరించారు. సరైన కేవైసీ ధృవీకరణ లేకుండానే మ్యూల్ ఖాతాలు తెరుస్తూ సైబర్ నేరగాళ్లకు ప్రైవేట్ బ్యాంకులు సహకరిస్తున్నట్లు తమ దర్యాప్తులో తేలిందని కమిషనర్ పేర్కొన్నారు.

## ఒప్పందానికి ఒప్పుకోకపోతే విధ్వంసమే..
# ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక!

ఇస్లామాబాద్/వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌కు మరోసారి తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందానికి అంగీకరించకపోతే ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి వంతెనను నాశనం చేస్తామని స్పష్టం చేశారు. అయితే, ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య చర్చల కోసం రేపు (ఏప్రిల్ 20న) అమెరికా ప్రతినిధి బృందం పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు వెళ్లనుందని వెల్లడించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "మేం చాలా న్యాయమైన ఒప్పందాన్ని ప్రతిపాదిస్తున్నాం. దానికి వారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాం. ఒకవేళ ఒప్పుకోకపోతే, ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి వంతెనను అమెరికా కూల్చేస్తుంది. ఇకపై మంచిగా వ్యవహరించేది లేదు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇరాన్ హంతక యంత్రాంగాన్ని అంతం చేసే సమయం వచ్చిందని, గత 47 ఏళ్లుగా ఇతర అధ్యక్షులు చేయలేని పనిని తాను చేస్తానని అన్నారు. గతంలో ఏప్రిల్ 11న ఇస్లామాబాద్‌లో పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చలు విఫలమయ్యాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేయగా, తమపై విధించిన ఆంక్షలు ఎత్తివేసి, స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయాలని ఇరాన్ కోరింది. ఆ చర్చలు విఫలమవ్వడంతో హర్మూజ్ జలసంధిలో అమెరికా నావికాదళ దిగ్బంధనం విధించగా, దానికి ప్రతిగా ఇరాన్ ఆ జలసంధిని మూసివేసింది. కాగా, హర్మూజ్ జలసంధిలో ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ట్రంప్ ఆదివారం ఆరోపించారు. ఫ్రాన్స్, బ్రిటన్‌కు చెందిన నౌకలపై ఇరాన్ కాల్పులు జరిపిందని తెలిపారు. జలసంధిని మూసివేయడం వల్ల ఇరాన్‌కే రోజుకు 500 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన నేపథ్యంలో సోమవారం జరగనున్న చర్చలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# విద్యాసంస్థల్లో డ్రగ్స్ నియంత్రణ.. గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్, ఏప్రిల్ 19 (భారత శక్తి) : తెలంగాణలోని విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల (డ్రగ్స్) నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ అంశంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో హైదరాబాద్ లోక్‌భవన్‌లో సమావేశమయ్యారు. ఈ భేటీలో డ్రగ్స్ కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించినట్లు ముఖ్యమంత్రి స్వయంగా వెల్లడించారు. ఈ సందర్భంగా గవర్నర్ పలు కీలక సూచనలు చేశారని, వాటిని ప్రభుత్వం తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటుందని ఆయనకు హామీ ఇచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు కఠినమైన చర్యలు చేపట్టే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు ఈ సమావేశం స్పష్టం చేస్తోంది. ఈ కీలక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డ్రగ్స్ నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# చెన్నై సూపర్ 6 స్టాలిన్ హామీల జల్లు

చెన్నై, ఏప్రిల్ 19, (భారత శక్తి): తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, చెన్నై జిల్లాను లక్ష్యంగా చేసుకుని 'చెన్నై సూపర్ 6' పేరుతో ఒక ప్రత్యేక ఎన్నికల మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. నగర మౌలిక సదుపాయాలు, రవాణా, పట్టణ సౌకర్యాలు, భవిష్యత్ ఆర్థిక వృద్ధి వంటి ఆరు కీలక రంగాల్లో మొత్తం 20 హామీలను ఇందులో పొందుపరిచారు. పట్టణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడంలో భాగంగా, చివరి మైలు కనెక్టివిటీ కోసం 1,000 కొత్త మినీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు డీఎంకే హామీ ఇచ్చింది. ఈ బస్సులు వీధులను బస్టాప్‌లు, మెట్రో స్టేషన్లు, రైల్వే హబ్‌లతో కలుపుతాయి. దీనికి తోడు, ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని 25 శాతం వరకు తగ్గించేందుకు ఏఐ (ఏఐ) ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను తీసుకొస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. ఎన్నూర్ నుంచి పూంజేరి వరకు చెన్నై పెరిఫెరల్ రోడ్ ప్రాజెక్టుతో సహా పదికి పైగా ప్రధాన పథకాలను 2027 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. మెట్రో రైలు విస్తరణ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను 2028 నాటికి, భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2029 నాటికి ప్రపంచ స్థాయి రహదారి మౌలిక వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని, రూ.10,000 కోట్ల పెట్టుబడితో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఏఐ, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ వంటి రంగాలపై దృష్టి సారించే ఈ కేంద్రం ద్వారా 20,000 అధిక వేతన ఉద్యోగాలను సృష్టిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, వీధికుక్కల సమస్యకు శాస్త్రీయ పరిష్కారంగా, యానిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమాన్ని బలోపేతం చేస్తామని, వెటర్నరీ వైద్యులు, డాగ్ క్యాచర్ల సంఖ్యను మూడు రెట్లు పెంచుతామని తెలిపారు. వీటితో పాటు, మెట్రో వాటర్ కనెక్షన్లు లేని ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు, అన్ని నివాస ప్రాంతాల్లో హైఇంటెన్సిటీ వీధి దీపాలు వంటి హామీలను కూడా ఈ మేనిఫెస్టోలో పొందుపరిచారు.

## హైదరాబాదులో ఈదురుగాలులు,
# వడగళ్ల వాన బీభత్సం

హైదరాబాద్, ఏప్రిల్ 19 (భారత శక్తి): హైదరాబాద్ నగరంలో ఆదివారం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి ఎండలు మండిపోగా, మధ్యాహ్నం తర్వాత ఆకస్మికంగా ఆకాశం మేఘావృతమైంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. చాలాచోట్ల వడగళ్లు కూడా పడటంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈదురు గాలుల ధాటికి చింతల్, పద్మనగర్ ప్రాంతాల్లో ఒక భారీ చెట్టు వేర్లతో సహా కూలిపోయింది. దీని ప్రభావంతో రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఈ ఘటనలో పలు ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయి. అయితే, ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, సికింద్రాబాద్, జీడిమెట్ల, కొంపల్లి, దుండిగల్, నిజాంపేట, బాలానగర్ సహా నగరంలోని అనేక ప్రాంతాల్లో వడగండ్ల వాన ప్రభావం చూపింది. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లో రాత్రి 7 గంటల వరకు భారీ వర్షం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు, మేడ్చల్‌మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, వికారాబాద్ సహా మరికొన్ని జిల్లాలకు యెల్లో అలర్ట్ ప్రకటించింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు.

# చంద్రబాబు బర్త్ డే సీడీపీ విడుదల చేసిన నారా లోకేష్

అమరావతి, ఏప్రిల్ 19 (భారత శక్తి): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు 76వ పుట్టినరోజు (ఏప్రిల్ 20) సందర్భంగా ఆయన తనయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఒక కామన్ డిస్‌ప్లే పిక్చర్ (సీడీపీ)ని విడుదల చేశారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన తర్వాత లోకేష్ ఈ సీడీపీని ఆవిష్కరించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. "మన నాయకుడు ఎన్‌సీబీఎన్ గారి పుట్టినరోజు గౌరవార్థం ఈ సీడీపీని అధికారికంగా విడుదల చేయడం గర్వంగా ఉంది" అని లోకేష్ తన సోషల్ మీడియా ఖాతాలో పేర్కొన్నారు. #CBNsirBirthdayCDP అనే హ్యాష్‌ట్యాగ్‌ను కూడా జత చేశారు. ఈ సీడీపీ విడుదలతో టీడీపీ శ్రేణులు, అభిమానులు సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్ చిత్రాలను మార్చుకుంటూ చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవలే తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్ కు కీలక పదోన్నతి లభించిన విషయం తెలిసిందే. పార్టీ చరిత్రలోనే తొలిసారిగా 'జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్' అనే పదవిని సృష్టించి, ఆ బాధ్యతలను లోకేష్ కు అప్పగించారు. ఈ నియామకంతో పార్టీలో లోకేష్ రెండో అత్యంత శక్తివంతమైన నేతగా, కార్యాచరణ అధిపతిగా మారారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలనాపరమైన అంశాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేందుకు వీలుగా, పార్టీ వ్యవహారాలను నడిపించే బాధ్యతను లోకేష్ కు అప్పగించినట్లు తెలుస్తోంది. 2029 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే వ్యూహంలో ఇది కీలక అడుగుగా పలువురు చూస్తున్నారు. ప్రస్తుతం లోకేష్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఒకవైపు మంత్రిగా, మరోవైపు పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టిన లోకేష్... తన తండ్రి పుట్టినరోజు సందర్భంగా సీడీపీని విడుదల చేయడంతో టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.

## తమిళనాడులో ఘోర విషాదం...
## బాణసంచా పరిశ్రమలో పేలుడు, 18 మంది మృతి

విరుధునగర్, ఏప్రిల్ 19 (భారత శక్తి): తమిళనాడులో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. విరుధునగర్ జిల్లా, కట్టనార్‌పట్టిలోని ఓ బాణసంచా ఫ్యాక్టరీలో ఆదివారం భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 18 మంది కార్మికులు మరణించినట్లు తెలుస్తోంది. ప్రమాద తీవ్రతకు మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. అయితే, విస్ఫోటనానికి దారితీసిన కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ దుర్ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. "కట్టనార్‌పట్టి బాణసంచా ఫ్యాక్టరీలో జరిగిన విస్ఫోటనంలో పలువురు మరణించారన్న వార్త తీవ్ర వేదనకు గురిచేసింది" అని ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని మంత్రులు కేకేఎస్ఎస్ఆర్ రామచంద్రన్, తంగం తెన్నరసులను సీఎం స్టాలిన్ ఆదేశించారు. బాధితుల కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌తో కూడా మాట్లాడి, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

# మహిళా బిల్లుపై కేంద్రం తదుపరి అడుగులు ఇవే!

న్యూఢిల్లీ ఏప్రిల్ 19 (భారత శక్తి): దేశ రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారిన మహిళా రిజర్వేషన్ బిల్లు (నారీ శక్తి వందన్ అధినియం) అమలు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) తర్వాతే రిజర్వేషన్లు అమలవుతాయని చెప్పడంపై విపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో, ఈ అడ్డంకులను అధిగమించేందుకు కేంద్రం కొత్త వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఈ బిల్లు అమలుకు సంబంధించి ఏకాభిప్రాయం సాధించేందుకు, త్వరలోనే అన్ని రాజకీయ పార్టీలతో మరోసారి విస్తృత స్థాయి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి వ్యక్తమవుతున్న ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని, అందరినీ కలుపుకొని పోవాలని యోచిస్తోంది. డీలిమిటేషన్ ప్రక్రియపై నెలకొన్న గందరగోళాన్ని నివారించేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసే అవకాశాన్ని కూడా పరిశీలిస్తోంది. అయితే, జనాభా లెక్కల సేకరణ పూర్తయితేనే డీలిమిటేషన్ చేపట్టడం సాధ్యమవుతుంది. అందుకే, ముందుగా సెన్సస్ ప్రక్రియను పూర్తి చేసి, ఆ తర్వాతే రిజర్వేషన్ల అమలు దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి రిజర్వేషన్లను అమలు చేయడం ద్వారా మహిళా ఓటర్ల మద్దతును కూడగట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. మరోవైపు, డీలిమిటేషన్ ప్రక్రియతో సంబంధం లేకుండా మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, అవసరమైన సాంకేతిక మార్పులతో బిల్లును తిరిగి పార్లమెంటులో ప్రవేశపెట్టే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి: కేటీఆర్

- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ త్వరగా కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్ష
- సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని కేటీఆర్ ట్వీట్
- హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స

హైదరాబాద్, ఏప్రిల్ 19 (భారత శక్తి): ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్ కల్యాణ్.. శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న కేటీఆర్.. "పవన్ కల్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆశిస్తున్నాను" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## నిజమా? అబద్ధమా?
# ఎంఎంటీఎస్ రైళ్లలో ఉచిత ప్రయాణంపై క్లారిటీ!

- ఎమ్ఎంటీఎస్ రైళ్లలో ఉచిత ప్రయాణంపై ప్రభుత్వ పరిశీలన
- దక్షిణ మధ్య రైల్వేకు ప్రతిపాదనలు పంపిన తెలంగాణ సర్కార్
- తుది నిర్ణయం కోసం రైల్వే బోర్డు ఆమోదం తప్పనిసరి
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి




హైదరాబాద్, ఏప్రిల్ 19 (భారత శక్తి): హైదరాబాద్‌లోని ఎమ్ఎంటీఎస్ రైళ్లలో ప్రయాణికులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే ప్రతిపాదన పరిశీలనలో ఉందని, దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ అంశంపై సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ప్రచారంలో ఉందని, ప్రజలు వాటిని నమ్మవద్దని అధికారికంగా ఒక ప్రకటనలో కోరింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఏప్రిల్ 7న ఈ ప్రతిపాదనను దక్షిణ మధ్య రైల్వేకు పంపింది. దీనిపై స్పందించిన రైల్వే శాఖ, ఈ పథకం అమలుకు సంబంధించిన నిబంధనలు, షరతులతో కూడిన అవగాహనా ఒప్పందం సమర్పించాలని కోరినట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం ప్రయాణికుల రద్దీ, ఇతర అంశాల ఆధారంగా ఎమ్ఎంటీఎస్ సేవలు నడుస్తున్నాయని, ఈ ప్రతిపాదనను తదుపరి చర్యల కోసం రైల్వే బోర్డు ఆమోదానికి పంపాల్సి ఉంటుందని రైల్వే అధికారులు వివరించారు. ఎమ్ఎంటీఎస్ రైళ్ల సంఖ్య, సమయాలు, స్టేషన్లలో కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై పూర్తి నిర్ణయాధికారం దక్షిణ మధ్య రైల్వేకే ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. రైల్వే బోర్డు నిబంధనల ప్రకారమే ఈ సేవలు కొనసాగుతాయని పేర్కొంది. ప్రస్తుతానికి ఈ ప్రతిపాదన పరిశీలన దశలోనే ఉందని, రైల్వే బోర్డు ఆమోదం తర్వాతే దీనిపై ఒక తుది నిర్ణయం వెలువడుతుందని ప్రభుత్వం తెలియజేసింది. అందువల్ల, ఈ విషయమై అధికారిక ప్రకటన వెలువడే వరకు వేచి చూడాలని, సామాజిక మాధ్యమాల్లోని అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# బాలాపూర్ టూ ఆదిబట్ల.. రోడ్లపై ఆక్రమణల తొలగింపు..

* 10 కిలోమీటర్ల మేర క్లీన్ చేసిన అధికారులు
* 313 నిర్మాణాలు ధ్వంసం.. భారీగా పోలీసు బందోబస్తు





బడంగ్‌పేట్, ఏప్రిల్ 19 (భారత శక్తి): బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆక్రమణల తొలగింపు డ్రైవ్ ఉధృతంగా సాగింది. బాలాపూర్ జంక్షన్ నుంచి నాదర్‌గుల్ మీదుగా ఆదిబట్ల HMWS పంప్ హౌస్ వరకు సుమారు 10 కిలోమీటర్ల మేర (రోడ్డుకు ఇరువైపులా) ఉన్న అక్రమ కట్టడాలను అధికారులు సోమవారం తొలగించారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 313 ఆక్రమణలను నేలమట్టం చేశారు.

*** శాశ్వత నిర్మాణాలపై బుల్డోజర్లు**

చాలా కాలంగా రోడ్లను ఆక్రమించి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్న నిర్మాణాలపై అధికారులు ఉక్కుపాదం మోపారు. తొలగించిన వాటిలో 222 తాత్కాలిక షెడ్లు ఉండగా, మరో 101 శాశ్వత నిర్మాణాలను కూల్చివేశారు. కూల్చివేతల అనంతరం రోడ్డుపై పేరుకుపోయిన శిథిలాలను తొలగించేందుకు 45 ట్రాక్టర్లను వినియోగించారు. ఈ పారిశుధ్య పనులు ఇంకా కొనసాగుతున్నాయి.

*** ఫ్లెక్సీలు, బోర్డులు తొలగింపు**

అక్రమ కట్టడాలతో పాటు రోడ్ల పక్కన అందవిహీనంగా ఉన్న 250 అక్రమ ఫ్లెక్సీలు, 45 భారీ అడ్వర్టైజ్‌మెంట్ బోర్డులు, 12 లాలిపాప్ బోర్డులను అధికారులు తొలగించారు. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్రచార సామగ్రిని ఎక్కడికక్కడ జప్తు చేశారు.

*** సమన్వయంతో ఆపరేషన్**

శంషాబాద్ జోన్ జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో జరిగిన ఈ డ్రైవ్‌లో వివిధ సర్కిళ్ల డెప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్ విభాగం ఏఈలు, డీఈలు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ కమిషనర్ నేతృత్వంలో సుమారు 120 మంది పోలీసులు, ఏసీపీలు భారీ బందోబస్తు నిర్వహించారు. వివిధ శాఖల నుంచి మరో 30 మంది అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని సమన్వయంతో ఆక్రమణలను తొలగించారు.

**—డెప్యూటీ కమిషనర్ & ఏసీపీ, బడంగ్‌పేట్ సర్కిల్16**



# కొలను సత్తమ్మగారికి నివాళి

ఎల్బీనగర్, ఏప్రిల్ 19 (భారత శక్తి) : లెక్చరర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు కొలను సుధాకర్ గౌడ్ మాతృమూర్తి సత్తమ్మ దశదిన కర్మ ఆదివారం నల్గొండ జిల్లా చిట్యాల మండలం పేరేపల్లిలో జరిగింది. ఈ కార్యక్రమానికి హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నగోని రవీందర్ గౌడ్, నాయకులు భీమిడి రామకృష్ణారెడ్డి, కొండోజు శ్రీనివాస్, ఖాజా తదితరులు హాజరయ్యారు. గ్రామంలోని సుధాకర్ గౌడ్ నివాసానికి చేరుకున్న నాయకులు.. సత్తమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుధాకర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు.



# ఉద్యోగ సాధనకు నైపుణ్యాలే కీలకం: నిపుణుల వెల్లడి

గజ్వేల్, ఏప్రిల్ 19 (భారత శక్తి) : గజ్వేల్ లో స్థానిక టివైఆర్ లైబ్రరీ, నాలెడ్జ్ సెంటర్‌లో ఆదివారం 'స్కిల్స్ రిక్వైర్డ్ ఫర్ జాబ్స్ అండ్ ప్లేస్‌మెంట్స్' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుంచి వచ్చిన గణిత శాస్త్ర అధ్యాపకురాలు, మాజీ ప్లేస్‌మెంట్ హెడ్ జె. రాగసుధ, జె. శివ సాయినాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొని అభ్యర్థులకు మార్గనిర్దేశం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం, ఇంటర్వ్యూలను ఎదుర్కొనే విధానం, ప్లేస్‌మెంట్స్ సాధించే పద్ధతులపై వివరించారు.ఈ సందర్భంగా జీఎంఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ కరస్పాండెంట్ వంటేరు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పట్టుదలతో శ్రమిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యమేనని యువతను ప్రోత్సహించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, నిరుద్యోగ యువత టివైఆర్ లైబ్రరీ వనరులు తమ సిద్ధతకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు
# అమరవాది లక్ష్మీనారాయణకు సన్మానం

గజ్వేల్, ఏప్రిల్ 19 (భారత శక్తి) : గజ్వేల్‌లో ఆదివారం ఆర్యవైశ్య మహాసభ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అండగా మహాసభ నిలుస్తుందని, వివిధ సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవలందిస్తున్నామని తెలిపారు. "సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్య మహాసభ" అని పేర్కొన్నారు.మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, నాచారం దేవస్థానం డైరెక్టర్, మండల అధ్యక్షులు జగ్గ్యాయగారి శేఖర్, పట్టణ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్, గోలి సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై మొదటిసారి గజ్వేల్‌కు రావడంతో సన్మానం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంప శ్రీనివాస్, అయిత రత్నాకర్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో 'మత్తు' వదిలించిన పోలీసులు

* వారం రోజుల్లో 174 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు
* 12 మందికి జైలు శిక్ష.. 16 మందికి సామాజిక సేవ





**MALKAJGIRI POLICE COMMISSIONERATE**

TRAFFIC ENFORCEMENT – WEEKLY REPORT (12.04.2026 TO 18.04.2026)

A FOCUSED INITIATIVE TO STRENGTHEN ROAD SAFETY AND MAINTAIN UNITERUPTED TRAFFIC MOVEMENT.

| S.No | VIOLATION TYPE | No of Challans Imposed |
|---|---|---|
| 1 | Cell Phone Driving | 1368 |
| 2 | Triple Riding | 1851 |
| 3 | Over Speed | 1800 |
| 4 | Signal Jump | 2261 |
| 5 | Wrong Side Driving | 10260 |
| 6 | Unauthorized Parking/ Obstruction of carriage way | 14702 |

DRUNK & DRIVE CASES

| S.No | Police Station | Booked Cases |
|---|---|---|
| 1 | Alwal Tr PS | 19 |
| 2 | Trimulgherry Tr PS | 21 |
| 3 | Begumpet Tr PS | 17 |
| 4 | Gopalapuram Tr PS | 13 |
| 5 | Malakjgiri Tr PS | 31 |
| 6 | Jawaharnagar Tr PS | 10 |
| 7 | LB Nagar Tr PS | 32 |
| 8 | Vanasthalipuram Tr PS | 0 |
| 9 | Uppal Tr PS | 1 |
| 10 | Kushaiguda Tr PS | 30 |

"Stop drinking, start thinking."

మల్కాజిగిరి, ఏప్రిల్ 19 (భారత శక్తి): రోడ్డెక్కితే చాలు మందుబాబులు రెచ్చిపోతున్నారు. మద్యం మత్తులో స్టీరింగ్ పట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవడమే కాకుండా, ఎదుటివారిని ప్రమాదంలోకి నెట్టేస్తున్నారు. ఇలాంటి వారి ఆటకట్టించేందుకు మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. గత వారం రోజులుగా (ఏప్రిల్ 12 నుంచి 18 వరకు) కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో భారీగా కేసులు నమోదయ్యాయి.

**పట్టుబడింది వీరే..**

పోలీసుల తనిఖీల్లో మొత్తం *174 మంది* మద్యం మత్తులో పట్టుబడ్డారు. వీరిలో ఎక్కువ భాగం ద్విచక్ర వాహనదారులే ఉండటం గమనార్హం. పట్టుబడిన వాహనాల వివరాలు ఇలా ఉన్నాయి: *టూ వీలర్లు: 146, *కార్లు:16, *ఆటోలు: 12, వీరందరిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశారు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సంట్రేషన్ (BAC) టెస్టుల్లో 11 మందికి 200 ఎంజీ కంటే ఎక్కువ మోతాదు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు.

**కోర్టులో చుక్కలు..**

గత వారం విచారణకు వచ్చిన 249 కేసుల్లో న్యాయస్థానం కఠిన నిర్ణయాలు తీసుకుంది. మత్తులో బండి నడిపిన,12 మందికి జైలు శిక్ష పడగా, మరో 16 మందికి జరిమానాతో పాటు సామాజిక సేవ చేయాలని ఆదేశించింది. మిగిలిన 221 మందికి భారీగా నగదు జరిమానా విధించింది.


**10 ఏళ్లు జైలుకే: డీసీపీ రాహుల్ రెడ్డి**

మద్యం తాగి వాహనం నడిపి ఎవరి ప్రాణాలైనా తీస్తే ఇకపై కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ డీసీపీ కె. రాహుల్ రెడ్డి హెచ్చరించారు.

* "మత్తులో ప్రమాదం చేసి ఎవరైనా చనిపోతే భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్ 105 కింద కేసు నమోదు చేస్తాం. దీనివల్ల నిందితులకు 10 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. డ్రైవింగ్ చేసేటప్పుడు బాధ్యతగా ఉండాలి." అని ఆయన స్పష్టం చేశారు.

# కవితక్క కొత్త పార్టీ విజయవంతం కావాలని ఉమామహేశ్వరంలో పూజలు

* పాండురంగా రెడ్డి ఆధ్వర్యంలో వేడుకగా అభిషేకాలు..
* ఈ నెల 25న మేడ్చల్ వేదికగా కవిత రాజకీయ ప్రకటన





నల్లమల (అచ్చంపేట), ఏప్రిల్ 19 (భారత శక్తి) : తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించబోయే నూతన రాజకీయ పార్టీ ప్రజల ఆదరణ పొందాలని కోరుతూ ఆదివారం ఉమామహేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ నెల 25న మేడ్చల్ వేదికగా కవిత తన రాజకీయ కార్యాచరణను వెల్లడించనున్న నేపథ్యంలో, ఈ ప్రస్థానం విజయవంతం కావాలని కోరుతూ స్వామివారికి అభిషేకాలు చేశారు.

*** ప్రజా సంక్షేమమే లక్ష్యం: పాండురంగా రెడ్డి**

ఈ సందర్భంగా కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేసిన కవిత, ఇప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయ వేదికను సిద్ధం చేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ఈ నూతన పార్టీ ప్రస్థానం సాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**చారిత్రక ఘట్టానికి మేడ్చల్ సిద్ధం**

ఈనెల 25న మేడ్చల్ మునీరాబాద్‌లోని శ్రీ అద్వయ కన్వెన్షన్‌లో పార్టీ విధివిధానాల ప్రకటన ఉంటుందని, ఇది రాష్ట్ర రాజకీయాల్లో ఒక చారిత్రక ఘట్టం కాబోతోందని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి విజయకిరణ్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. కవిత నేతృత్వంలో సాగే ఈ నూతన ప్రస్థానానికి ప్రజలు, అభిమానులు మద్దతు తెలపాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# మహనయీం చర్చి వార్షికోత్సవంలో ఈటల రాజేందర్

* ఘనంగా 45వ వార్షిక వేడుకలు
* హాజరైన మాజీ కార్పొరేటర్ లచ్చిరెడ్డి

బి.ఎన్.రెడ్డి నగర్: ఏప్రిల్ 19 (భారత శక్తి) : స్థానిక శ్రీ సాయిరాం కాలనీలోని మహనయీం పూర్ణ సువార్తదైవ సమాజం (మహనయీం ఫుల్ గాస్పల్ చర్చి ఆఫ్ గాడ్) 45వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చి నిర్వాహకులు జాన్ బాబు, జాన్ బోయాని ఆహ్వానం మేరకు మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**సభ్యులకు శుభాకాంక్షలు**

ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. చర్చి సభ్యులందరికీ 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు శాంతికి దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.. కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నిర్వహణ కార్యదర్శి సంజీవరెడ్డి, కోశాధికారి కోటేశ్వరరావు, కన్వీనర్ హరికృష్ణ పాల్గొన్నారు. వీరితో పాటు రాజకీయ నాయకులు నూతి శ్రీనివాస్, సీదార్ల జాన్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సుధీర్, చిన్న యాదవ్, కౌశిక్, శబరి నాథ్, దిలీప్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు సురేష్ కుమార్, మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.